నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
1
సోమవారం | జనవరి 01,2024 | www.navatelangana.com

జిల్లా జట్టుకు కబడ్డీ క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ క్రీడా మైదానంలో నిర్వహించిన 49వజూనియర్ జిల్లాస్థాయి కబడ్డీ సెలక్షన్స్ జిల్లా కబడ్డీసెక్రెటరీ పూల నాగయ్య, సీనియర్ కబడ్డీ ప్లేయర్ చుక్కల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ సెలక్షన్‌లో, మండలంలోని కొలను పాక గ్రామానికి చెందిన బాశేటి రమ్య, అబ్బ సాని భవాని, యాదాద్రి జిల్లా బాలికల కబడ్డీ జట్టుకు సెలెక్టయ్యారు. వీరు జనవరి 11,12,13వ తేదీలలో సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థాయికబడ్డీ టోర్న మెంట్‌లో పాల్గొన్నారు.



ఉన్నత విద్య కోసం ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని పాండ్యనాయక్‌తండాకు చెందిన ధరావత్ శ్రీనునాయక్ ఇటీవల మృతి చెందింది.అతని కూతురు రాజేశ్వరి ఎంబీబీఎస్ ఉన్నత చదువు కోసం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల చందుపట్ల (టీ)1997-1998 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన బాల్యమిత్రులు రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో లాలు, శివరాం, సలీం, వెంకట్‌రెడ్డి, కృష్ణ, అమ్మ,శ్రీను,గోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఇయర్ జోష్..



- ముమ్మరంగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్
- చెడును వదిలి.. మంచిని స్వీకరించి..

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రపంచంలో వెలకట్టలేనిదంటూ ఏదైనా ఉందంటే అది ఒక్క సమయం మాత్రమే. కళ్లు తెరిచి, మూసే లోపు రోజులు గడిచిపోతున్నాయి. ఆ కాలచక్రంలో 2023వ సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి, చేదు గుర్తులను మనకు వదిలి వెళ్లిపోయింది. లేత భానుడి కిరణంలా ఆనందోత్సాహాలతో నూతనోత్తేజం నింపేందుకు 2024 సంవత్సరం మన ముంగిట నిలిచింది. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. 2023వ సంవత్సరం.. కాలగర్భంలో కలిసిపోయి కొత్త ఆశలను రేకెత్తిస్తూ 2024వ సంవత్సరం ఆరంభమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నుంచే నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. అర్ధరాత్రి దాటేవరకూ హంగామా కొనసాగింది. ముఖ్యంగా మందు, విందు పార్టీలు జరుపుకునే యువత వేడుకలు శృతి మించకుండా పోలీసులు పలు ఆంక్షలు విధించారు. మహిళలు, యువతులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులేయడంలో మునిగితేలుతున్నారు. ఇందుకోసం మార్కెట్‌లో లభించే రంగుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. బేకరీ నిర్వాహకులు నోరూరించే కేక్‌లు తయారు చేసి అమ్మకానికి పెట్టారు. రూ.100నుంచి ఆపైన రకరకాల కేకులు విక్రయించారు. నూతన సంవత్సరం వేడుకలకు మద్యం దుకాణాలు, బార్లు పెద్దఎత్తున మద్యం స్టాక్ పెట్టుకున్నాయి. ఈ రెండు రోజుల్లో మాంసం అమ్మకాలు సైతం భారీగానే జరుగుతున్నాయి. చికె న్ సెంటర్లు, మటన్‌షాపులు, చేపల వ్యాపారులకు అందుకనుగుణంగా తమ ఏర్పాట్లు చేసుకున్నారు. మార్కెట్లో గ్రీటింగ్ కార్డులు కొనేవారు కరువయ్యారు. కార్డులకు కాలం చెల్లిన నేపథ్యంలో.. ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకున్నారు. అర్ధరాత్రి నుంచే 'ఆన్‌లైన్'లో శుభాకాంక్షలు సందడి మొదలైంది.

చెడును వదిలి.. మంచిని స్వీకరించి..

పల్లె, పట్నం తేడా లేకుండా న్యూ ఇయర్ వేడుకలకు కుర్రకారు రెడీ అయ్యారు. కొత్త సంవత్సరంలో నూతనోత్తేజం పొందాలన్న ఆలోచనలో కొందరున్నారు. చెడును వదిలి మంచిని స్వీకరించాలని కొందరు, మత్తుపానీయాలకు స్వస్తిపలకాలన్న ఆలోచనలో మరికొందరు..! ఇలా తమ సన్నిహితులతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. గత 2 సంవత్సరంలో కరోనా లాక్‌డౌన్‌తో అతలాకుతలమైన ప్రజలకు ఈ ఏడాదిలోనైనా తమ జీవితంలో అంతా మంచే జరుగాలని, పట్టిందల్లా బంగారమై దశ తిరగాలనే ఆశతో దేవాలయాల్లో ప్రత్యేకపూజలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలను వినూత్నంగా తెలిపేందుకు యువత సిద్ధ పడుతోంది. దీంతో బాణాసంచా, న్యూ ఇయర్ కేకులకు గిరాకీ పెరుగుతుంది. జిల్లాకేంద్రంలోని వివిధ పార్టీ కార్యాలయాల్లో, అధికారుల బంగ్లాలు, ఇళ్ళల్లో న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు ద్విచక్ర వాహనాల మీద పట్టణంలో తిరుగుతూ హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ స్నేహితులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి సరదాగా గడిపారు. ఎస్పీ బంగ్లాలో అపూర్వరావు తన కుటుంబ సభ్యులతో, పోలీసు అధికారులతో న్యూఇయర్ వేడుకలను ఘనంగా జరిపారు. కేకులను కట్‌చేసి స్వీట్లను పంచుకొని ఆట పాటతో గడిపారు. ప్రభుత్వ కార్యాలయంతోపాటు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల ఇళ్ళల్లో తమ కార్యకర్తలతో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లోగల స్వపోషణ తెలుగు బాప్టిస్టు చర్చిలో ఫాదర్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి క్యాండిల్స్ వెలిగించి న్యూఇయర్ వేడుకలు జరిపారు. భక్తులు ప్రత్యేక ప్రార్థనలుచేశారు. అదేవిధంగా మిషన్ కాంపౌండ్‌లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో కూడా వేడుకలు జరిగాయి. దేవరకొండ రోడ్‌లోని మరియరాణి కేథడ్రల్ చర్చిలో విచారణ ఫాదర్ ఆధ్వర్యంలో, వివిధ రంగులతో ముగ్గులు వేశారు. అపార్ట్‌మెం ట్లు, కాలనీల్లో ప్రత్యేకంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు మధ్య రాత్రి వరకు అనుమతించటంతో అవన్నీ సందడిగా మారాయి. అమ్మకాలు ముమ్మరంగా సాగాయి. మందు ప్రియులకు, రెస్టారెంట్లు, బార్లు తెరిచి ఉండడంతో వారు తాగి తూగారు. అదే విధంగా మాంసం దుకాణాల్లో మాంసాన్ని ముమ్మరంగా కొనుగోలుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా గస్తీ తిరుగుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణమంతా విద్యుత్ కాంతులతో విరాజిల్లుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్. రాములు తెలిపారు.ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్-24 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో ఆగిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను ప్రభుత్వం పరిశీలించి వెంటనే పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సబ్జెక్టు టీచర్ల కొరతను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య, ప్రధానకార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే .యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె.అరుణభారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు దామోదర్,బి.పాపిరెడ్డి,ఎస్.నాగేశ్వరరావు, బి.ఆడం, వి రమేశ్, ఎస్.సోమయ్య, డి.శ్రీనివాస్‌చారి, ఎం.రవీందర్, ఆర్.రమేశ్, ఉదయభాస్కర్, గౌస్,సోమయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చివ్వెంల

టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభ ఆదివారం కుడకుడలో నిర్వహించారు.మండల మహాసభకు ముఖ్యఅతిథిగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య మాట్లాడారు.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ముందుందని తెలిపారు. మండల మహాసభలో 2023-2024 గాను నూతన మండలకమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా దురుసోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు గాడి.లాలు, జి.వరలక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా నూనావత్ సైదానాయక్,కార్యదర్శులుగా యాదయ్య సైమోన్, కర్నాకర్, శ్రీనివాస్‌రెడ్డి,లక్ష్మి అనురాధ, నవీన్,ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గంగరాజు,వీఓటీటీ కన్వీనర్‌గా రవీందర్,సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా కోటయ్య ఎన్నికయ్యారు.ఎన్నికల పరిశీలకులుగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లాశాఖ కోశాధికారి వెంకటయ్య, జిల్లాశాఖ కార్యదర్శి బండి పాపిరెడ్డి, జిల్లాశాఖ కార్యదర్శి వెలుగు రమేశ్, అల్లి నాగయ్య శంకర్,పరమేష్ వ్యవహరించారు.





ఎమ్మెల్యే కుంభంను కలిసిన పైళ్ల మల్లారెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం సుంకిశాల వాస్తవ్యులు, డాక్టర పైళ్ల మల్లారెడ్డి, వారి కుమారుడు సాకేత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర సాంఘిక సంక్షేమ సేవ సమితి సుంకిశాల కమిటీ సభ్యులు పైళ్ల ఉపేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌డీ పట్టభద్రునికి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలపరిధిలోని తొండ గ్రామానికి చెందిన పోతురాజు కృష్ణ పీహెచ్‌డీలో డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా చిన్ననాటి మిత్రులు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి యొక్క మిత్రుడైన సుంచు మధు వారికి జ్ఞాపకార్థంగా తొండ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం ఆవిష్కరణ చేసి తమ మిత్రుడైన పోతరాజు కృష్ణ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డాక్టరేట్ పట్ట పొందడంతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు వేల్పుల మహేష్,గొడుగు సోమనారాయణ, నీరటి నర్సింహ,నిమ్మల నాగరాజు ,నీరటి శ్రీధర్, ఓర్సు శ్రీను,కుంచంసుధాకర్, మెతుకు నరేష్, సోమవారపు శ్రీలత,వేల్పుల ధనమ్మ, స్వాతి, చిత్తలూరు యాకన్న, పల్లెర్ల రమేష్, రాజేష్, ఈరెంటి యాకస్వామి, బాష్పాల మహేందర్ పాల్గొన్నారు.



అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- తొలి దశలో ఓటరు నమోదుకు శ్రీకారం
- ఫిబ్రవరి 6 వరకు ఓటర్ల నమోదు
- ఏప్రిల్ 4 నాటికి తుది ఓటర్ల జాబితా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించినందున ఉపఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ వివరాలను వివరించారు.మొదట ఓటునమోదు షెడ్యూల్ ప్రచురణ 30న ఉంటుందని , దరఖాస్తుల స్వీకరణ చివరి ఫిబ్రవరి 6, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన తేదీ 24, అభ్యంతరాలస్వీకరణ తేదీ 24,నుండి 14, వరకు ఉంటుందన్నారు. అలాగే అభ్యంతరాల పరిష్కారం మార్చి 29 తదుపరి తదుపరి ఓటర్ల తుదిజాబితా తేదీ.4.4.2024 న ఉంటుందని తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 6వరకు దరఖాస్తుల స్వీకరణ అవకాశం కల్పించారని తెలిపారు.జిల్లాలో నవంబర్ 1, 2023 నాటికి డిగ్రీ పూర్తయి మూడేండ్లు నిండిన వారందరూ దర ఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



ఎమ్మెల్యేకు ఘనసన్మానం

నవతెలంగాణ-మోతే

గెలిచిన తర్వాత నూతనంగా వచ్చిన ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్‌పద్మావతిని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో మండలానికి చేరుకొని ఆదివారం పూలమాలలు, శాలువాలు,బొకేలతో ఘనంగా సన్మానించారు.ఆమెకు సిరికొండ గ్రామస్తులు నాగలిని బహూకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోషిరెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మద్ది భాస్కర్‌రెడ్డి,రాఘవపురం గ్రామ శాఖ అధ్యక్షులు మట్టిపల్లి రామల్లు, బత్తిని లక్ష్మయ్య ,బత్తిని రవి, బత్తిని శ్యామల, కారింగుల లింగమూర్తి, నందిగామ కృష్ణారెడ్డి,సతీష్‌బాబు,సైదులు, గణేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన గ్రామపంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంలో ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిని గ్రామపంచాయతీ కార్మికులు ఆదివారం కలిసి ఆమెను సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కలగాలని ఉపేందర్, కాంపాటి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర ,జలగం తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, అక్కులయ్య, నాగరాజు, వీరబాబు, సంతోష్ పాల్గొన్నారు.



2023 పోరాటాల సంవత్సరం

- పాలకపక్షాలను వెనక్కు కొట్టిన ప్రజానీకం

నవతెలంగాణ-భువనగిరి

ఇయర్ రౌండప్

యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలను ఎన్నుకున్నారు. 2023ను పోరాటాల సంవత్సరంగా పేర్కొనవచ్చు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగా పలు అంశాలపై సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్‌తో పాటు ప్రజలు, మహిళలు రాజకీయాలకతీతంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు ఐక్యంగా కదిలారు. దేశ, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో పాటు స్థానిక సమస్యలు ముఖ్యంగా భూనిర్వాసితుల పునరావాసం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగాయి. అందులో సీపీఐ(ఎం) అగ్రభాగాన ఉండి ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేసి విజయవంతమైంది. జిల్లాలో సీపీఐ (ఎం) చేసిన పోరాటాలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరి నృసింహ కాళేశ్వరం ప్రాజెక్ట్ భూనిర్వా సితులకు నష్టపరిహారం అందించాలని జనవరిలో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహిరంగ లేక రాయడం ద్వారా ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.తిమ్మాపురం గ్రామస్తులు నిర్వహిస్తున్న దీక్షలకు మద్దతు ఇవ్వడంతో పాటు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రెండు రోజులపాటు పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.దీంతో ప్రభుత్వంలో స్పందన కలిగి నష్టపరిహారం అందించడం ప్రారంభించారు.ఇది సీపీఐ(ఎం) విజయంగా భావించవచ్చు. త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు చేస్తున్న దీక్షలకు కాంగ్రెస్, సీపీఐ(ఎం),సీపీఐ మద్దతు పలికి ప్రజా ఉద్యమంలో పాల్గొన్నాయి. ఫిబ్రవరిన 28న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపాధిహామీ నిధులు తగ్గించడానికి నిరసనగా, మూసీ ప్రక్షాళన కోసం, ఎయిమ్స్ లో సిబ్బంది, మౌలిక సదుపాయాలు, నిధుల కోసం గ్రామీణ, పట్టణ, మండల జిల్లా స్థాయిలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.మార్చి 28న బీజేపీ మతోన్మాద చర్యలు హార్థిక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన జన చేతన యాత్రకు స్వాగతం పలుకుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు నాటి బహిరంగ సభకు కేంద్ర పలుడు బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు పాల్గొన్నారు. ఏప్రిల్ నెలలో ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని వినతిపత్రాలు అందజేశారు.ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించాలని వర్షంతో తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాని కొనుగోలు చేయాలని 65 కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జులై 20న భూమి, స్థానిక సమస్యలపై జిల్లా వర్క్‌షాప్ నిర్వహించడంతో పాటు జిల్లా సమస్యలపై సర్వేలు నిర్వహించారు. జూలై 24న మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటనలను ఖండిస్తూ గ్రామస్థాయిలో నిరసనలు తెలిపారు. ఆగస్టులో వర్షపు నష్టంతో కొట్టుకపోయిన రోడ్లు, కాలువలు, కొట్టుకపోయిన కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ముందుగా జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వర్షనష్టాన్ని పరిశీలించారు.ఆగస్టు 14న పేదలకు భూములు పంచాలని గ్రామీణ సమస్యలు పరిష్కరించాలని జిల్లాలోని 17 మండలాలలో ,మున్సిపాలిటీలో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు.సెప్టెంబర్ ఒకటి వ తేదీ నుండి ఏడు వరకు నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ జిల్లాలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. సెప్టెంబర్ 26న దళితులకు,బీసీ, మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణాలను అందించాలని, గృహలక్ష్మి ఎంపికలో పారదర్శకత లోపించకుండా ఏకపక్ష నిర్ణయాలపై నిరసనగా జిల్లా కేంద్రాల్లో నిరసన తెలిపారు. అక్టోబర్ నెలలో కార్పొరేట్ విధానాలను బీఆర్ఎస్,బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై, నియంతృత్వ విధానాలపై విస్తృతంగా నిరసనలు తెలిపారు. డిసెంబర్ నెలలో పార్లమెంట్‌లో భద్రతాచర్యలు విఫలంపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్మికుల సంస్థల ఆధ్వర్యంలో అంగన్వాడీలు,ఆశాలు, సెకండ్ ఏఎన్ఎంలు, అసంఘటిత కార్మికులు వేర్వేరుగా ప్రజా ఉద్యమాలు నిర్వహించారు.సుమారు 50 రోజులపాటు నిరసన కార్యక్రమం చేపట్టారు.వారికి సీఐటీయూ అండగా నిలిచింది.వ్యవసాయ కార్మికసంఘం, అఖిలభారత మహిళ (ఐద్వా)సంఘం రైతు సంఘం,సీఐటీయూ, గీత, చేనేత సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జిల్లాలో జరిగాయి. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనేక ప్రజావ్యతిరేక చర్యలు చేపట్టడంతో ఆ పార్టీలకు డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో వారు ఎన్ని పన్నాగాలు పన్నినా ప్రజలు వెనక్కు నెట్టేశారు.స్పష్టంగా ఈ సంవత్సరంలో ప్రజలు మార్పులు కోరుకున్నారు.



రామన్నపేటలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి జహంగీర్

పాలకుల అప్రజాస్వామిక, నియంతృత్వ విధానాలు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాల వైపు వచ్చారు

వైషమ్యాలను సృష్టించిన నాయకులకు బుద్ధి చెప్పిన ప్రజలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అవలంబించిన అప్రజాస్వామ్యక విధానాలు నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాల వైపు వచ్చారు. 2023వ సంవత్సరంలో ప్రజలు అనేక భారాలు మోశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నర్సింహ ప్రాజెక్టు కింద భూములు,ఇళ్లు, స్థలాలు కోల్పోయిన ప్రజలు చేసిన ఆందోళనలో ప్రత్యక్షంగా పాల్గొని వారి పక్షాన నిలబడ్డాం. వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం ఉద్యమం కొనసాగించాం.అందులో విజయం సాధించాం. ప్రజలు ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ నియంతృత్వ విధానాలను నిరసిస్తూ గద్దె దింపారు. అధికారంలోకి వస్తామని రెంకలేసిన బీజేపీకి పలు స్థానాలలో డిపాజిట్ కూడా రాలేదు.రాష్ట్రంలో అరాచకం ప్రజల మధ్య వైషమ్యాలనురెచ్చగొట్టి రాజకీయ లబ్దిపొందాలనుకున్న వ్యక్తులు ధర్మపురిఅరవింద్, బండి సంజయ్, ఈటెల రాజేందర్, రఘునందన్‌రావును తిరస్కరించి ప్రజలు ఓడించారు. 2023 సంవత్సరం రాష్ట్రంలో స్పష్టమైన మార్పును కోరుకొని కాంగ్రెస్‌కు మెజార్టీ అందించారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం తను ఇచ్చిన హామీలను అమలు చేయాలి.బీజేపీ నియంతృత్వ విధానాలపై 2024లో పోరాటం కొనసాగిస్తాం.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం ప్రజలు చెప్పాలి.వారిని ఓడించకపోతే దేశ భవిష్యత్ అంధకారమవుతుంది.

ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలు

నల్గొండ జిల్లాలో 2023వ సంవత్సరం ప్రజాఉద్యమాలు నడిచాయి.ఈ ప్రజాఉద్యమాల్లో ముఖ్యంగా ప్రధాన రహదారులు వేయాలని సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని, మున్సిపల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, బీజేపీ మతోన్మాద ఆర్థిక విధానాలపై రైతాంగ సమస్యలపై ఉద్యమాలు నడిచాయి.సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.జనవరి 2023 23వ తేదీన ఇచ్చంపల్లి నుండి నల్గొండ వరకు నలగొండ ఇచ్చంపల్లి నేషనల్ హైవే రోడ్డు పనులు నిర్వహించాలని పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. అదే నెలలో ముషంపల్లి నుండి నల్గొండ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఆ యాత్రలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఫిబ్రవరి నెలలో పాములపాడు నుండి మాడుగులపల్లి వరకు పాదయాత్ర నిర్వహించి మండల సభ నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆ కార్యక్రమంలో పాల్గొని తనసందేశాన్ని ఇచ్చారు.మార్చి నెలలో తెలంగాణ సాయుధ వారోత్సవాల్లో భాగంగా అమరవీరులను స్మరిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారు. బిజెపి మతోన్మాద, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించి జనచైతన్య యాత్రకు స్వాగతంపలికి సభ నిర్వహించారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. పట్టణంలో మున్సిపల్ లో సమస్యలు పరిష్కరించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘాల (ఐద్వా), చేనేత, గీత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వారి సమస్యల కోసం పోరాటాలు నిర్వహించారు. ప్రజా ఉద్యమాలను ప్రజలు పెద్దఎత్తున పాల్గొని వాటిని విజయవంతం చేశారు. దేశంలో నిర్వహించిన రైతు ఉద్యమాలకు సంఘీభావం తెలిపారు రైతులకు మద్దతు ధర ఇవ్వాలని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళనకు చేపట్టారు.ఐకేపీ కేంద్రాలను పరిశీలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులకు మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.

'ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతిరోజూ వ్యాయామంతో పాటు మితా ఆహారం తీసుకోవాలని తహసీల్దార్ పందిరి యాదగిరి అన్నారు.వాకర్స్ క్లబ్ కోరిక మేరకు హెల్త్ పై హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మతకాల చలపతిరావు సహకారంతో ఆదివారం స్థానిక జమ్మిగడ్డలోని సఖీ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షలకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.మనం తీసుకునే ఆహారంతో పాటు పనిఒత్తిడి వల్ల 30 ఎండ్లకే తీవ్రమైన దీర్ఘ కాలిక జబ్బులకు గురై మరణిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ వ్యాధికి గురవుతున్నారని తెలిపారు.డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ పేద కుటుంబాల వారికి ఏ జబ్బు వచ్చినా వాకర్స్ క్లబ్ వారు కోరితే తక్కువ బిల్లుపై వైద్యం చేస్తామని చెప్పారు.హెల్త్ పై హాస్పిటల్ జమ్మిగడ్డలో ఇప్పటికే పెద్ద పెద్ద ఆపరేషన్లు చేసి రోగుల ప్రాణాలు కాపాడామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ పై హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చలపతిరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు రెపాల శ్రీను వాసు, మంజుల,వల్లెంశేఖర్, నెమ్మాది వెంకటేశ్వర్లు, అంకతి వెంకన్న, వీరారెడ్డి, ఉదయ్, నర్సయ్య, మామిడి సైదులు, మురళి,అర్.వెంకన్న, మందాడి సైదులు, వెంకట రెడ్డి, ప్రదీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | జనవరి 01. 2023 | www.navatelangana.com

యువత క్రీడలలో రాణించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత తాము ఎంచుకున్న క్రీడలు రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం బాల ఉన్నత పాఠశాలలో వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంధం యాదగిరి, లంకెల నిరంజన్ రెడ్డి, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, బహుమతి దాతలు ఎస్ కే ఆదాం, వేమూరి నవీన్, ఎస్కే బాగ్దాద్ ,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేట జిల్లా ప్రజలకు రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఎస్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆశలు ఆకాంక్షలని నెరవేరాలని మంత్రి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన కార్యక్రమాలు ద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధికి దరఖాస్తులను స్వీకరించి వారికి సంక్షేమ పథకాలు అందజేయ నుందన్నారు.ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యామ్‌లను పునర్ధరించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు.ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

నవతెలంగాణ-మునగాల



మండల అభివృద్ధి కి అధికారులు సమ న్వయం తో పనిచేయారని కోదాడ ఎ మ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి కోరారు.ఆదివారం ఎంపిపి ఎలకా బిం దు నరేందర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్ర జలకు ఏలాంటి ఇబ్బందులు వున్నా త మ దృష్టికి తేవాలని సూచించారు. అధికారులు తప్పుడు వ్యవహారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారు లు అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నారని పలువురు సర్పంచ్ లు సభ దృష్టికి తేవటం తో ఆమె స్పందించారు. బిల్లుల చెల్లింపులో అధికారులు సర్పం చ్ లను ఇబ్బందులకు గురి చేస్తే ఏమాత్రం క్షమించేది లేదని మండి పడ్డారు పార్టీలకు అతీతంగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంని చెప్పారు. అంతకు ముందు మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాల యం లో ఈఓఆర్డీ భూపాల్ రెడ్డి అన్ని రకాల పనుల కు కమీషన్లు అడుగుతు న్నారని ఎమ్మెల్యే కు మొర పెట్టు కున్నా రు. గత కొన్ని సంవత్సరాలుగా బిల్లుల మీద పర్సంటేజీలు వసూలు చేస్తున్నా రని ఆరోపించారు. డబ్బులు ఇవ్వందే పనులు కావటం లేదని చెప్పారు.ఆయ నను వెంటనే బదిలీ చేయాలని కోరారు గత ఏడాది కాలంగా చేసిన పనులకు చెక్కు లు ఇవ్వటం లేదని సభలో మొ ర పెట్టుకున్నారు.అన్ని డిపార్టు మెంటు లో ఇదే విధానం కొనసాగుతుందని ప లువురు సర్పంచ్ లు ఆరోపించారు.ఇం కా మండలం లో ఆర్ అండ్ బి అధికా రుల పనితీరు సక్రమంగా లేదని గణప వరం ఆకుపాముల సింగిల్ విండో చైర్మ న్లు చందా చంద్రయ్య,వల్లపురెడ్డి రామి రెడ్డి సభ దృష్టికి తెచ్చారు.గణపవరం వాగు వద్ద రోడ్డు నిర్మాణ పనులు చేస్తు న్న సమయం లో లిఫ్ట్ పైపులు పగిలి పోయినా పట్టించుకోవడంలేదని చెప్పా రు. దీంతో గణపవరం చెర్వులోకి నీరు నిం పటం నిలిచిపోయిందని చెప్పారు. జాతీయ రహదారి విస్తరణ పనుల సమయంలో ఆకుపాముల లిఫ్ట్ పైపులు డ్యామేజ్ అయిన కారణంగా రైతులకు నీరందని పరిస్థితి నెలకొందని తె లిపారు. అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డు లు పెంక్షన్లు అందించాలని మున గాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ కోరారు. అనంతరం ఎమ్మె ల్యే పలువురు లబ్దిదారులకు క ల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల ను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, వైస్ ఎంపి పి కొలిశెట్టి బుచ్చిపాపయ్య,ఆర్డీ ఓ సూర్యనారాయణ,తాహశీల్దారు ఆం జనేయులు,ఇన్ చార్జ్ ఎంపిడిఓ విజ యలక్ష్మి, ఎఓ బాణోత్ అనిల్ కుమార్, సర్పంచ్ లు గోపిరెడ్డి వెంకటరెడ్డి, వీరం రెడ్డి లింగారెడ్డి, మునగాల ఎంపిటిసి లు వుప్పుల రజిత జానికిరెడ్డి, కాసర్ల కల్పన శ్రీనివాసరావు, పలువురు అధి కారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమల్ల రాజేష్‌కు సాంకేతిక శిక్షణ కోసం మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన రెడ్డిమల్ల రాజేష్ పేద విద్యార్థి కావడంతో సాంకేతిక శిక్షణ కోసం వెళ్లలేకపోయాడని గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న రాజీవ్‌సాగర్ శిక్షణ కోసం అయ్యే ఖర్చు రూ.1,20,000 తానే భరిస్తానని ముందుకొచ్చారు.ఈ సందర్భంగా రాజీవ్‌సాగర్ మాట్లాడుతూ ఆ ట్రైనింగ్ పూర్తయేంత వరకు తను బాధ్యత తీసుకుంటానని, మొదటినెల ట్రైనింగ్ ఫీజు రూ.20 వేలను రాజేష్‌కు అందజేశారు.ప్రతినెలా రూ.20వేలచొప్పున ఇస్తానని తెలిపారు.దీంతో రాజేష్ రాజీవ్‌సాగర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

టేబుల్ ఫ్యాన్ బహూకరణ

నవతెలంగాణ-మోతె



స్థానిక ఉపసర్పంచ్ దోస్పాటి రాములు వారి మిత్రులు మండలకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రానికి ఆదివారం టేబుల్‌ఫ్యాన్‌ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో బి.జ్యోతి, అంగన్‌వాడ్ టీచర్ దోసపాటి పద్మ,మోయినమ్మ, విజయలక్ష్మీ, గోవిందమ్మ పాల్గొన్నారు.

న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామెల్ తుంగతుర్తి నియోజకవర్గప్రజలకు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతిఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని, సంపద సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. 2024లో సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అన్ని మండలాల్లోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

మూసీ నదిపై లిఫ్ట్ నిర్మాణానికి స్థలపరిశీలన

- రూ.36 కోట్ల నిధుల మంజూరుకు నివేదికలు
- మంత్రి ఉత్తమ్‌కి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక నాయకులు

నవతెలంగాణ-పాలకవీడు

పాలకవీడు మండలం బెట్టే తండా లిఫ్ట్ నిర్మాణానికి నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నుండి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు పాలకవీడు జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ తెలిపారు.బెట్టె తండా సమీపంలోని మూసీ నదిపై నిర్మించ తలపెట్టిన లిఫ్ట్ నిర్మాణ స్థలాన్ని ఆదివారం జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్, గ్రామ సర్పంచ్ మాలోత్ మోతిలాల్ లతో నీటిపారుదల శాఖ జిల్లా సిఇ రమేష్ బాబు, ఎస్ఇ నరసింహారావు,ఇఇ శ్రీనివాస్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ విలేకరులతో మాట్లాడుతూ బెట్టే తండా పరిసర గ్రామాలైన సజ్జాపురం, పాడియా తండా, ప్రాంతాలలో తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు 2041 ఎకరాలకు సాగు నీరు అందించాలని లక్ష్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మూసీ నదిపై బెట్టే తండా లెఫ్ట్ నిర్మాణానికి అనుమతులు ఇప్పించేందుకు, పార్లమెంటు సభ్యుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేశారు. అప్పుడు అనుమతులు లభించినప్పటికీ ప్రభుత్వ సహకారం అందకపోవడంతో నిధులు మంజూరీ కాలేదు. దీంతో ఈనెల 23న నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మరోసారి సమస్య వివరించినట్లు తెలిపారు. అలాగే మూసి ఒడ్డు సింగారం వద్ద మూసీ నదిపై లిఫ్ట్ నిర్మాణం చేపడితే గుడుగుంట్ల పాలెం, ఎల్లాపురం, సజ్జాపురంలో కొంత భాగం భూములకు సాగునీరు అంది సస్యశ్యామలం అవుతాయని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. బెట్టేతండా లిఫ్ట్ కు గతంలో రూ 26 కోట్లు నిర్మాణానికి ప్రతిపాదించగా నేడు రూ 36.40 కోట్ల వ్యయం కానుందని ఈ మేరకే అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. తాను కోరిన వెంటనే బెట్టే తండా లిఫ్ట్ నిర్మాణానికి జిల్లా స్థాయి అధికారులను పరిశీలనకు పంపడం పట్ల మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెట్టే తండా గ్రామ వార్డు సభ్యులు మాలోతు హాతిరాం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్ నాయకులు వినోద్ , శ్రీను, రమణ కిషన్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థుల్లో క్రీడా ఆసక్తిని పెంపొందించేందుకు వైస్ ఛాన్సలర్ చొల్లేటి గోపాల్‌రెడ్డి విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఆనందంతోపాటు దేహదారుఢ్యం లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ అల్వాల్ రవి, ప్రిన్సిపాల్ రవి, హెచ్ఓడీ వెంకటరమణారెడ్డి విద్యార్థులు ఆకాష్ రాథోడ్, ప్రసాద్ అర్జున్ వంశీ రానిష్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థుల వినూత్న ప్రదర్శన

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

గతేడాదికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2024 కు స్వాగతం పలుకుతూ మండలపరిధిలోని ఏనుబాముల గ్రామానికి చెందిన జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం వినూత్నంగా ప్రదర్శన చేశారు.2024 ఆకృతిలో విద్యార్థులు చేసిన వినూత్న విన్యాసం పలువుర్ని ఆకట్టుకుంది.

ప్రతి అడుగు అభివృద్ధి వైపు..

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రతి అడుగు అభివృద్ధి వైపేనని.. గ్రామస్తుల సహకారంతో ఇకనుండి ప్రతి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకులు దాయం సోమిరెడ్డి అన్నారు.ఆదివారం మండలపరిధిలోని వెంపటి గ్రామంలోని పాత ఎస్సీకాలనీలో సీసీరోడ్లు వేయకుండా అధ్వానంగా ఉన్న వీధులను పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు కాలనీవాసులతో కలిసి వీధుల గుండా నడుచుకుంటూ వెళ్లి సమస్యలను స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కొరకు ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయం అభివృద్ధికి సోపానంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. కాలనీవాసులు చెప్పిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు.20 ఏండ్లుగా ఏ ఎమ్మెల్యే చేయని పనిని ప్రస్తుత శాసనసభ్యులు మందుల సామేలు వచ్చి రాగానే కొత్తకాలనీలో ఉన్న హైటెన్షన్ వైర్లను తీసివేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇకనుండి గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా మనమందరం పనిచేసుకుంటూ వెళ్లి ఇతర గ్రామాలకు ఆదర్శవంతంగా ఉండాలని కోరారు.గ్రామ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, ఉపాధ్యక్షులు మూరగుండ్ల వీరయ్య, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు తొప్పెట్ల శంకర్, నాయకులు సంజీవరెడ్డి, సూదగానిరాజయ్య, నర్సయ్య, కొండ వెంకన్న, పుల్లూరు పరుశరాములు, పులుగుజ్జ నర్సయ్య, మాదరబోయిన రవి, కొండగడుపుల ఎల్లయ్య, ముత్తయ్య, కోరుకొప్పుల రమేష్, జాజుగల్ల రాజు,దినేష్, అశోక్, పరుశరాములు, జగదీశ్ పాల్గొన్నారు.

20 ఏండ్ల నిరీక్షణకు విముక్తి కల్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెంపటి గ్రామ ఎస్సీ కొత్త కాలనీలో ఉన్నటువంటి హై టెన్షన్ వైర్లు భయంతో కాలనీవాసులు పడ్డ 20 ఏండ్ల నిరీక్షణకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నేడు విముక్తి కల్పించారు. వివరాల్లోకెళ్తే.. గ్రామంలో కొత్త ఎస్సీ కాలనీ మధ్యలో నుండి వెళ్లిన హై టెన్షన్ వైర్లతో కాలనీవాసులు ఎంతో ఇబ్బందులు పడ్డారు. గతంలో నలుగురు ఎమ్మెల్యేలకు ఎన్ని వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయింది.10 ఏండ్ల కింద మండలపరిధిలోని మద్దిరాల గ్రామానికి చెందిన ధర్మారపు సోమయ్య తన అత్తగారి ఇంటికి వచ్చి బట్టలు ఆరవేయడానికి తీగలు కడుతుండగా విద్యుత్ ఘాతానికి గురై ప్రజలు చూస్తుండగానే కండ్ల ముందు మృతి చెందాడు. ఇలాంటి హృదయ విదారకమైన సంఘటనలు ఎన్నో జరిగిన నాయకుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది. నూతనంగా ఎన్నికైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఇటీవల గ్రామానికి వచ్చిన సందర్భంగా కాలనీవాసులు సమస్యను తెలియజేయడంతో వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు.అందుకు స్పందించిన అధికారులు రెండు రోజుల్లో అట్టి విద్యుత్‌లైన్‌ను మార్చి కాలనీ అవతల నుండి లైను వేయడం జరిగింది. దీంతో కాలనీవాసుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. అందుకు తమ సమస్యను గుర్తించి పరిష్కరించిన ఎమ్మెల్యే చిత్రపటానికి కాలనీవాసులు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి మార్గం చూపే గొప్ప నాయకుడు నియోజకవర్గానికి దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు దాయం సోమిరెడ్డి, గ్రామ అధ్యక్షులు సగ్గం నరసయ్య, ఉపాధ్యక్షులు మూరగుండ్ల వీరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తొప్పెట్ల శంకర్, నాయకులు సంజీవరెడ్డి, సూదగాని రాజయ్య, నరసయ్య, కొండ వెంకన్న, పుల్లూరు పరుశరాములు, పులుగుజ్జ నరసయ్య, మాదర బోయిన రవి, కొండగడుపుల ఎల్లయ్య, ముత్తయ్య కోరుకొప్పుల రమేశ్, జాజుగల్ల రాజు,దినేష్, అశోక్, పరుశరాములు, జగదీష్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కొత్త సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యసాధనకు పాటుపడాలని నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీలను సమర్థవంతంగా అమలుపరిచేందుకు కృషి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రజలకు అందజేస్తామన్నారు.ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

రాజకీయాలలో ఓపిక అవసరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాజకీయాలలో ఓపిక అనేది చాలా అవసరం అని పరిస్థితులు ఎప్పుడూ ఒకే మాదిరిగా ఉండవని పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది పదవులు వస్తాయని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు 2024వ సంవత్సరంలో ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు నియోజక వర్గంలో ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు

నవతెలంగాణ-మునగాల

మునగాల నుంచి గణపవరం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ దివారం సిపిఐఎం మండల కమిటీ ఆ ధ్వర్యం లో కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి కి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యద ర్శి చందా చంద్రయ్య మాట్లాడుతూ గ ణపవరం నుంచి కీతవారి గూడెం వర కు రోడ్డు విస్తరణ పనులు జరుగుతు న్నాయని చెప్పారు. అయితే మునగా ల నుంచి గణపవరం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున పనులు ప్రారం భించలేదని చెప్పారు. ఈ విషయమై కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే నిధులు మంజూ రు కాలేదని తెలుపు తున్నారని ఎమ్మె ల్యే దృష్టికి తెచ్చారు.నిలిచి పోయిన రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చే యించాలని కోరారు.ఇంకా ఎల్ 33 ఎత్తిపోతల నుంచి ధనలక్ష్మి ఎత్తిపోత ల పథకం వరకు రోడ్డుకు పై వున్న వి ద్యుత్ స్తంభాలను తొలగించాలని సూ చించారు.లింక్ రోడ్లు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు పరిష్కరించాలని కో రారు. వినతిపత్రం అందించిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చుల కూర స్వరాజ్యం,జూలకంటి విజయల క్ష్మి,బోళ్ళ కృష్ణారెడ్డి, సుంకర పిచ్చయ్య, బి. నాగయ్య, జ్యోతి వున్నారు.

ప్రజాపాలన ఒక కాలయాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

నాటి కేసీఆర్ ప్రభుత్వ సకల కుటుంబ సర్వే లాగానే నేటి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగేదేమి ఉండదని, ఇదొక కాలయాపన (టైమ్ పాస్) ప్రయత్నమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శిస్తూ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. అభయహస్తం ఆరు గ్యారంటీల అమలు దరఖాస్తులలో పొందుపర్చాల్సిన అంశాలల్లోనే ఎన్నోఅనుమానాలున్నాయని చెప్పారు. రేషన్‌కార్డు నెంబర్, బ్యాంకు అకౌంట్ నెంబర్ లేకుండా సంక్షేమ పథకాల మంజూరుకు దరఖాస్తులు తీసుకొని లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని అన్నారు. గ్రామపంచాయితీ, మున్సిపాలిటీ, రెవిన్యూ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో నెలల తరబడి తిరిగినా సాధారణ పనులు సైతం కావని అలాంటిది ఇన్ని లక్షల దరఖాస్తుల్ని పరిశీలించి, లబ్దిదారుల్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాల్ని అందించేదెప్పుడని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా సరిపడా సిబ్బంది లేరని, సగం పోస్ట్ లు ఖాళీగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తొందర్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు, ఆతరువాత పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయని, ఎలెక్షన్ కోడ్ పేరుతో ఈ ప్రక్రియను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కన పడేయటం ఖాయమని జోష్యం చెప్పారు. ఎన్నో ఆశలతో, ఎంతో నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని, ఇలాంటి జిమ్మిక్కులు మాని చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మునగాల

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించాలని కోరుతూ ఆదివారం మండల విలేకరులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతిపత్రం అందించా రు.ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడారు. మండల జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కారంచేసి త్వరలో వారికి ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. త్వరలో స్థానిక ఆర్డిఓ తో చర్చించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలను తానే స్వయంగా పంపిణీ చే స్తానని ఆమె హామీ ఇచ్చారు. అనంత రం ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి మండల పరిషత్ సమావేశానికి విచ్చేసి న పద్మావతి రెడ్డిని స్థానిక జర్నలిస్టుల పూలమాల శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, గంధం సై దులు,అనంతుల కృష్ణ, సిహెచ్ సీతా రాం, బి. గోవర్ధన్ , పసుపులేటి సందీప్, ఎస్ గోపి, దస్తగిరి, సతీష్ పాల్గొన్నారు.

ప్రవాస భారతీయుల అభ్యున్నతికి కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అమెరికాలో ప్రవాస భారతీయుల సంక్షేమానికి ఎంతో గొప్ప కృషిచేసిన దివంగత నేత ఎన్నారై నలమల చంద్రమౌళీశ్వర రావు వర్ధంతి పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సందర్భంగా టిడిపి నేత చావ సహదేవరావు కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ మాజీ సర్పంచ్ గొట్టే వెంకట రామయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు చంద్రమౌలే శ్వరరావు ప్రవాస ఉపాధి భారతీయులకు విద్యా ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు ఆయన ప్రవాస భారతీయులకు చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రైతు వెంకటేశ్వరరావు నర్సింగ్ వెంకటేశ్వర్లు శాఖమూరి సతీష్ డాక్టర్ శివప్రసాద్ టి అంజయ్య ఎస్కే జానీ మట్టపల్లి రావు ముత్తినేని వెంకటేశ్వరరావుకట్ట గోపాల్ రావు శివరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్



విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ వారి ఆధ్వర్యంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హన్మకొండ వారు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీస్ శాఖ వారికి, జర్నలిస్టులకు,హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నవారికి వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత ఆపరేషన్లు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ, ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న వారికి ఉచితంగా చెకప్ లు చేసి అవసరమైన ఆపరేషన్లు చేస్తామన్నారు.ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచిత రవాణా, వసతి, భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి నెలలో మొదటి మంగళవారం తో పాటు మూడవ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కాబట్టి ఇట్టి అవకాశాన్నిప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన సంవత్సర సందడి

- బేకరీలో జోరుగా కొనుగోలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



2023వ సంవత్సరం ముగింపు 2024 సంవత్సరం ప్రారంభం నూతన సంవత్సర సందడి అర్ధరాత్రి వరకు నార్కట్ పల్లి పట్టణంలో కొనసాగింది. బేకరీల ను ప్రత్యేకంగా అలంకరించి వినియోగదారులను ఆకర్షించే విధంగా ముస్తాబు చేశారు. యువత పాత సంవత్సరానికి బై బై చెప్పి కొత్త సంవత్సరానికి ఆహ్వాన పలికేందుకు అర్ధరాత్రి వరకు యువత సందడి చేశారు. బేకరీలో కేకులను కొనుగోలు గతం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా జరిగిందని వ్యాపార వర్గాలు పేర్కొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | జనవరి 01, 2024 | www.navatelangana.com

జాయింట్ సెక్రెటరీగా ఎండి. అఫ్రన్



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర నాల్గో తరగతి ఉద్యోగస్తుల సెంట్రల్ యూనియన్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆఫీస్ సబర్డినేట్‌గా పని చేయుచున్న ఎం.డి. అఫ్రన్‌ను నియమించారు. నూతనంగా రాష్ట్ర సంఘానికి ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హైదరాబాద్ సంఘం భవనంలో ఎన్నికైన నూతన కార్యవర్గానికి ప్రొసిడింగ్స్ తెలంగాణ టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, గౌరవ అధ్యక్షులు ఖాదర్‌బిన్ హసన్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా ప్రజలందరికీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవించాలంటే పరస్పరం గౌరవించుకొనే వ్యవస్థ బలపడాలని పేర్కొన్నారు.కానీ మతోన్మాద రాజకీయశక్తులు ఆటంకంగా మారాయని, 2024 సంవత్సరంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రబృందాన్ని ఓడించాలన్నారు. భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులకు గుణపాఠం నేర్పాలని కోరారు.ఈ సంవత్సరంలో ప్రజలు కుల, మతాలకతీతంగా సోదరభావంతో మెలగాలని ఆశిస్తున్నట్టు తెలిపారు.

ఆలయ అభివృద్ధిపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి దేవాలయ అభివృద్ధిపై అఖిలపక్ష రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. యాదగిరిగుట్ట మండలకేంద్రంలో ఆపార్టీ పట్టణకమిటీ సమావేశం ఎస్‌కె లతీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి ఆలయ అభివృద్ధి పట్ల రాజకీయ పార్టీలకు కానీ స్థానికులకు కానీ,విలేకర్లకు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో అనేక అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో జరిగిన అవకతవకలపై సమగ్రంగా విచారణ చేపట్టి అఖిలపక్ష సమావేశం నిర్వహించి తెలియజేయాలని తెలిపారు.ఆటో కార్మికులకు గుట్టపైకి వెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు.ప్రజా పాలన పేరుతో గ్రామసభలలో దరఖాస్తులు ప్రజలకు సక్రమంగా అందజేయడం లేదన్నారు. ప్రజలందరికీ దరఖాస్తులు అందజేయాలని ఆయన సూచించారు. బసవాపురం రిజర్వాయర్ వల్ల భూమి



కోల్పోయిన నిర్వాసితులకు డబ్బులు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా బస్వాపురం రిజర్వాయర్ పనులు పూర్తిచేసి సాగు తాగు నీరందించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం గంధమల్లను రిజర్వాయర్ చేపట్టడం పట్ల నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, నాయకులు నూకల భాస్కర్‌రెడ్డి, ఒంటేరు పెంటారెడ్డి, పేరబోయిన నరసింహ, బండి రెడ్డి ఈశ్వర్ రెడ్డి, నల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ తెచ్చిన తంట

- గుర్రపుడెక్కపై విషప్రయోగం
- పంటచేనుపై ప్రభావం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

డ్రోన్ కెమెరాతో చెరువులో గుర్రపు డెక్కపై విష ప్రయోగం చేయడంతో పక్కనే ఉన్న పంట పొలం విష ప్రయోగం జరిగి 8 నుంచి 10 ఎకరాలు ఎండిపోయిన సంఘటన మండలపరిధిలోని సురేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఉన్న ఊరచెరువు పక్కనే ఉన్న పట్టా భూమిలో కొన్ని ఎకరాల పొలంను గ్రామంలోని(కొంత మంది) రైతులు ఏనుగు రామిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, ఏనుగు మహిపాల్‌రెడ్డి ఏండ్ల తరబడిగా సాగు చేసుకుంటున్నారు.ఈ భూమిలో ఈనెల 15 వ తేదీన వరినాట్లు వేయగా ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం ఊర చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించేందుకు సూరెపల్లి గ్రామానికి చెందిన మత్స్యసహకారసంఘం సభ్యులు కొందరు హానికరమైన గడ్డిమందు, పురుగుమందును డ్రోన్‌తో పిచికారీ చేయడంతో పక్కనే ఉన్న వరి పొలంపై డ్రోన్ ప్రభావంతో గడ్డి మందు పడి పూర్తిగా ఎండిపోయింది. దీనిపై పొలానికి సంబంధించిన రైతులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పొలంలో వరినాట్లు వేసి ఉన్న సమయంలో మా గ్రామానికి చెందిన మత్స్యసహకార



సంఘం సభ్యులు ఊర చెరువులో గుర్రపుడెక్కను తొలగించేందుకు డ్రోన్‌తో హానికరమైన గడ్డి మంది పురుగుల మందు పిచికారీ చేయడంవల్ల డ్రోన్ ద్వారా గడ్డి మందు పక్కనే ఉన్న పొలంలో పడటంతో పదెకరాల వరకు వరినాట్లు పూర్తిగా ఎండిపోయాయన్నారు.దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు.ఈ పంట నష్టం పరిధిలో 8 నుంచి 10 ఎకరాల వరకు పంటచేను ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పొలంపక్కనే డ్రోన్ ద్వారా విషపుమందు వాడకూడదనే విషయం తెలిసినా కావాలనే ఉద్దేశంతో సూరెపల్లి మత్ససహకార సంఘం సభ్యులు హానికరమైన గడ్డి మందు డ్రోన్ ద్వారా పిచికారీ చేయడంతో మా పంటపొలాలు ఎండిపోయాయని,తద్వారా రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు.ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోని రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్టు,అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, అసంఘటితరంగా కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. మండలకేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ సమావేశం సాయిలు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారిన పార్టీలు మారిన కార్మికుల సమస్యలు



మాత్రం పరిష్కారం కావడం లేదని పెట్టుబడుదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వరంగసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైత్సంగం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకలశ్రీశైలం, కమిటీ సభ్యులు జూపల్లి బాబు, బాలయ్య సత్తయ్య, సాయిలు, బ్రహ్మాచారి, అండాలు ,లక్ష్మీ, పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల గడువు పెంచి అర్హులందరికి అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజా పాలనలో ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల గడువు పెంచి అర్హులందరికి అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండలకమిటీ సమావేశం బొజ్జ బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్‌డి.జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారంటీ పథకాలను అర్హులందరికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లాకమిటీ సభ్యులు



బూర్గు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, మండలకమిటీ సభ్యులు జక్కిడి రాంరెడ్డి, పల్లె మధుకృష్ణ, కొండె శ్రీశైలం, బోయ యాదయ్య పాల్గొన్నారు.



హరిహరపుత్ర అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం హరిహరపుత్ర అయ్యప్ప మహా పడిపూజ ఆలేరు పట్టణంలో ఆదివారం శివాలయంలో భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్యాతిరిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వపి ంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వరబు లక్ష్మణ్ గురుస్వామి, వేదాటి సత్యనారాయణ శాస్త్రి ఆలయ అర్చకులు, అయ్యప్ప గురుస్వాములు, మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలకేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆదివారం మృతుని కుటుంబానికి సాయం అందించి పరామర్శి ంచారు. మృతుడు ఎర్రగోకుల బాలము త్తయ్య కుటుం బానికి 50 కిలోల బియ్యం అందజేయగా కుటుంబ సభ్యులు గౌటే ఫౌండే షన్‌కు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాంగళ్ళ శ్రీనివాసులు, పెద్ద ప్రభాకర్, ఎర్రగోకుల జస్వంత్, గోకుల మల్లయ్య, ఎర్ర గోకుల నాగార్జున, బాచి కృష్ణ, కనకయ్య, వరిమడ్ల మల్లేష్, గుర్రం బాబు, పొంటికూర చింటూ, నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



అనుమతి లేకుండా చెట్టు నరికేశారంటూ రైతు ఫిర్యాదు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం బొందు గుల రెవెన్యూ పరిధి లోని వ్యవసాయ పట్టా భూమిలో తన అనుమతి లేకుండా 20 సంవత్సరాలకు పైగా గల అల్లనేరేడు చెట్టును నరికివేసి నట్లు బాధిత రైతు ఎం. సుమతి తెలిపారు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం వివరాలు చెప్పారు. తమ భూమిలోని చెట్టును అనంతరెడ్డి అనే వ్యక్తి నరికి వేసినట్లు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ఉద్యమ ఫోరం మండల కన్వీనర్‌గా నోముల

నవతెలంగాణ-రామన్నపేట



తెలం గాణ ఉద్యమ ఫోరం మం డల కన్వీనర్‌గా మండల ంలోని నీర్నే ముల గ్రామానికి చెందిన నోముల శంక ర్‌ను నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ ఎస్‌కె. చాంద్ ఉత్తర్వులు అందజేశారు. ఆదివారం శంకర్ విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు అనేక పోరాటాల నిర్వహించామని, లాఠీ దెబ్బలు తినడంతోపాటు జైలుకూ వెళ్లామన్నారు.



శ్రీకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త రాధాకృష్ణ హాస్పిటల్‌లో శ్రీకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ద్వారా రాధాకృష్ణమూర్తి, డాక్టర్ అరుణదేవి డాక్టర్ స్త్రీల వైద్య నిపుణులు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ స్త్రీలకు సంబంధించిన వ్యాధులను, సంతానం లేని వారికి, సాధారణ కాన్పులు థైరాయిడ్ సమస్యలు నెలసరి సమస్యలు సుఖ వ్యాధి తెలుపు సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నీటి బుడగల చికిత్స, ఐ రిస్క్, ప్రెగ్నెన్సీ సంతాన సాఫల్య గర్భకోశ వ్యాధులకు రొమ్ములలో కణుతల క్యాన్సర్‌కు చికిత్స ప్రతి ఆదివారం ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచితంగా చూస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగరెక్క స్వామి, మెడికల్ షాప్ రాజు, స్త్రీలు,నర్సులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

నూతన సంవత్సర సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు..2023 గడీల పాలన అంతం చేసి ప్రజా పాలనకు ప్రజలకు పట్టం కట్టారని గుర్తు చేశారు. 2024 సంవత్సరంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుపుతాం అన్నారు. గత ఏడాది అంతా సుఖ సంతోషాలతో గడిచినట్లే ఈ ఏడాది మీ కుటుంబాలు సుఖ శాంతులతో విలసిల్లాలని ఆకాంక్షించారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు నామీద పెట్టిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఒమ్ము చేయకుండా నియోజవర్గ అభివృద్ధికే కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు పెట్టుకొని ఆలక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024లోకి అడుగుపెడుతున్న రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని కోరుతూ అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నిధుల లేమితో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి



- గత ప్రభుత్వ హయాంలో అరా కొరగా నిధులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామాల అభివృద్ధితోనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. గత ప్రభుత్వ ఆయాంలో విరివిగా గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని చెబుతున్నప్పటికీ, గ్రామాలను పరిశీలిస్తే గ్రామాలఅభివృద్ధికి గతప్రభుత్వంలో అరకొర నిధులు మంజూరయ్యాయని తెలుస్తుంది. ఆలేరు మండలంలోని కొలనుపాక, రాఘవాపురం, పటేల్‌గూడెం, శ్రీనివాసపురం, కందిగడ్డతండా, గుండ్లగూడెం, టంగుటూరు, శరాజుపేట, కొల్లూరు, మదనపల్లి, తూర్పుగూడెం, గొలనుకొండ, మంతాపురి, శర్బనాపురం గ్రామాలను పరిశీలిస్తే అభివృద్ధి జరగాల్సింది ఎంతో ఉంది.ఆయా గ్రామాలలో కొన్ని చోట్ల సీసీ రోడ్లనిర్మాణ పనులు చేపట్టినప్పటికీ, అభివృద్ధి పనులు జరిగినప్పటికీ మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ హయాంలో నుతనా గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణం, మిషన్ భగీరథ నీటి పంపిణీ పైప్‌లైన్ నిర్మాణం, విషయం కాకతీయ కాలువల పనులు, పునరుద్ధరణ పనులు జరిగాయి. శ్మశానవాటిక పనులు, రైతువేదికలు నిర్మించారు. అభివృద్ధి పనులకు అరకొర నిధులే మంజూరయాయని, కాంట్రాక్టర్లు పనిచేసినప్పటికీ నిధులు చెల్లించకపోవడంతో కొన్ని పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆ గ్రామాల సర్పంచులు వాపోతున్నారు. గ్రామాల అభివృద్ధికి జనరల్ ఫండ్, ఎస్ఎఫ్‌సీ, స్టేట్ ఫైనాన్స్, సీఎఫ్‌సీ, సెంట్రల్ ఫైనాన్స్ కార్పొరేషన్ 15 ఫైనాన్స్ నిధులతోనే గ్రామాల ఆధునీకరణ, పంచాయతీ కార్మికులకు వేతనాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బ్లీచింగ్ ఫౌడర్ కొనుగోలు, గడ్డి మందుల పిచికారీ, మోటర్లు బాగుచేయడం, పంచాయతీలలో పేపర్ ఖర్చులు, కంప్యూటర్ ఆపరేటర్ చెల్లింపులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, మెయింటెనెన్స్ ఇతర ఖర్చులు గ్రామాల సెక్రటరీలు పనులు చేపట్టారు. మండలంలోని మంతపురి గ్రామంలో చెల్లించినట్లయితే 2022, 23 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి మార్చి వరకు సెంట్రల్‌ఫైనాన్స్ నుండి 6,30,548 రూపాయల మంజూరయ్యాయి.సెంట్రల్ ఫైనాన్స్ నిధులనుండి 8 లక్షలా 11వేలా156 రూపాయల నిధులు మంజూరయ్యాయి. జనరల్ ఫండ్ నుండి 2,16,946 గ్రామాభివృద్ధికి వచ్చాయి.ఈ నిధులనుండే గ్రామాభివృద్ధి కొరకు శానిటేషన్, ట్రాక్టర్ డ్రైవర్, కారోబార్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఇంత భత్యాలు చెల్లించడంతో పాటు విద్యుత్ బిల్లులు, అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసే శిలాఫలకాల ఏర్పాటుకు, నర్సరీల నిర్వహణ ఖర్చులకు, గ్రామాభివృద్ధి పనులకు నిధులు వెచ్చించినట్లు గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ పారుపల్లి లావణ్య, సెక్రెటరీ గొట్టం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. 2024 సంవత్సరం జనవరి నెలలో సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో, గ్రామాల అభివృద్ధి పనుల కోసం మరిన్ని నిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా గ్రామాల అభివృద్ధికి నిధులు వచ్చినట్టయితే అభివృద్ధి గ్రామాల అభివృద్ధి వేగవంతంగా నిర్వహించవచ్చని ఆయా గ్రామాల సర్పంచులు తెలియజేశారు.

ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

- పారుపెల్లి లావణ్య



సర్పంచ్ మంతపురి నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి.గ్రామాల అభివృద్ధికి నిధులలో విడుదలలో ప్రాధాన్య కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం జరగాలి. గ్రామఇన్‌చార్జి సర్పంచ్‌గా గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేశా. చాలీచాలని నిధులతో గ్రామ అభివృద్ధికి పాటు పడాల్సి వచ్చింది.సర్పంచుల పదవుల కాలం ముగియవచ్చింది.ఉన్న నెలరోజులలో కొంత గ్రాంటు మంజూరైతే గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించినట్టవుతుంది.

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ అన్నారు. ఆదివారం సుందరయ్యభవనంలో సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాయకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకులు మాత్రం మార్పు రావడంలేదన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా రోజురోజు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ కార్మికులు అనేక సమస్యలకు గురి చేస్తున్నారన్నారు. సంఘటిత,



అసంఘటితరంగాల్లో అనేక ఏండ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులంతో వెట్టి చేయించుకుంటున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, కొండయ్య, శంకర్,రాజయ్య, ధనమ్మ, శ్యామల, కవిత, యాదగిరి, నర్సింహ పాల్గొన్నారు.

కొలనుపాక బ్రిడ్జి పరిశీలన

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఉన్నటువంటి బ్రిడ్జిని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదివారం పరిశీలించారు. వర్షంకాలం వస్తే ప్రమాద స్థితిలోకి మారే ఈ బ్రిడ్జి పనులను ప్రారంభించేందుకు, ముందస్తుగా అధికారులతో కలిసి పరిశీలించారు. బిడ్జి నిర్మాణం కొరకు



రివ్యూ సమావేశాన్ని అధికారులతో నిర్వహించారు.రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో బిడ్జి నిర్మాణంకోసం 14కోట్లా50లక్షలా రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పలువురు జిల్లా అధికారులు సీఈ మోహన్‌నాయక్, ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి,ఈఈ శంకరయ్య, ఏఈ భరత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అయోధ్య అక్షింతల పూజాకార్యక్రమాలు

నవతెలంగాణ-రాజాపేట

అయోధ్య తీర్థ క్షేత్ర అతి పవిత్ర స్వర్ణ అక్షింతల పూజా కార్యక్రమాలు, భజనలు ఆదివారం కూడా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, ఆర్ఎస్ఎస్, బిజెపి, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటి ంచిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మర్యాల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వాన్ని చేర్పించడం జ రి గి ం ది . ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని ,కాంగ్రెస్ అధికారంలోకి



రాగానే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ మూడు లక్షల రుణం,కౌలు రైతులతో సహా ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసాగా ఇస్తామని భూమి లేని వారికి 12,000 వేల రూపాయలు సంవత్సరానికి రాయితీగా ప్రకటించారన్నారు.కానీ ఇంతవరకు ఇలాంటి రైతులకు సమాచారం అందజేయాలని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ముస్త్యాలపల్లి బస్టాండ్ దగ్గర బస్సులను ఆపాలని రాస్తారోకో

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని ముస్త్యాలపల్లి బస్టాండ్ వద్ద బస్సులను ఆపాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్డుమీద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడారుల. కొన్ని నెలల నుండి ముస్త్యాలపల్లి బస్టాండ్ దగ్గర బస్సులు ఆపక ప్రజలు, విద్యా ర్థులు ,ప్రయాణికులు నానా ఇబ్బం దులు పడుతు న్నారని తెలి పారు.



గతంలో ము స్త్యాలపల్లి నుండి చీమలకొ ండూరు నుండి ఉదయం సాయంత్రం బస్సు ఉండేదని, మళ్లీ పునరుద్ధరించాలని కోరారు. భువనగిరి నుండి మోత్కూరు రోడ్డులో ప్రతి బస్సు అన్ని బస్టాండ్‌ల వద్ద ఆపాలని అధికారి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనర్సయ్య, బీఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి పసునాది పరమేష్, పసనాది బాబు, పసనాది కిష్టయ్య, గంటెపాక లక్ష్మయ్య, గంటెపాక చంద్రయ్య, గంటెపాక మధు, కళ్లెం శ్యాంసన్, కళ్లెం సాలమన్, కల్యాణ్,బన్ని, పల్లపు చంద్రయ్య, రాజు, పసనాది రాములు, గంధమల్ల రమేష్, మాజీ ఉపసర్పంచ్ గొరైల కాపుర సంఘం అధ్యక్షులు వడ్డే జగతి, చిట్యాల యాదగిరి, గంటపాక బాలయ్య, గంటెపాక రాఘవ పాల్గొన్నారు.

ఐదు స్కీములనూ అమలు చేయాలి



నవతెలంగాణ-శాలిగౌరారం

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు ముందు ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల తెలిపారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవాలంభించిన బీఆర్ఎస్ ఓడించి కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అనేక పోరాటాలు చేసిన ఘనత సీపీఎం పార్టీకి ఉందని ఆమె అన్నారు. జనవరి 3న జరిగే జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులు అందరూ హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, సభ్యులు సైదుల, శ్రీనివాస్, సిరిపంగి అంజయ్య, డెంకాల లింగయ్య, కల్లూరి లింగయ్య, తెలుకుంట్ల జగన్, మక్కాబుచ్చిరాములు, గుండ్లపల్లి వెంకన్న, అంకర్ల కొమరయ్య పాల్గొన్నారు.

'పంట దిగుబడులను ఇతర గ్రామాలకూ తీసుకెళ్లవచ్చు'

నవతెలంగాణ-పెద్దవూర



రైతు ఉత్పత్తి దారులు కంపెనీలో సభ్యత్వం తీసుకున్న రైతులు తమ మొబైల్ వ్యాన్ ద్వారా పండించిన పంట దిగుబడులను ఇతర గ్రామాలకు సులభంగా తీసుకెళ్లవచ్చని నాబార్డు హైదరాబాద్ రీజనల్ జనరల్ మేనేజర్ పిటి ఉష అన్నారు. ఆదివారం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో రూరల్ మార్టు గేమ్ కింద మంజూరైనా మొబైల్ వ్యాన్‌ను జెండాఊపి ప్రారంభించి మాట్లాడారు. ఎఫ్ఆర్ఓకీ సంభందించిన అన్నిరకాల కార్యక్రమాలను విక్షించామని తెలిపారు. అదేవిదంగా ఇంకా సభ్యత్వం తీసుకొని రైతులు సభ్యత్వం తీసుకొని మొబైల్ వ్యాన్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు ఉత్పత్తి దారులు ఛైర్మెన్ సోమా కృష్ణమూర్తి, సీఈ ఓ ఆవుల జానారెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్ సోమా పవన్‌కుమార్, ఆనంతమ్మ, రమావత్ చీనానాయక్, చందునాయక్, తరి బిక్షం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా గ్రామాల అభివృద్ధి



- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-శాలిగౌరారం

నియోజకవర్గంలోని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్టు ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. ఆదివారం శాలిగౌరారం (సాకర్ల) నుండి గురుజాల గ్రామం వరకు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాలిగౌరారం మండలాన్ని అన్ని రంగాలలో దశలవారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలనలో ప్రజలు తమ దరఖాస్తులను స్వీకరించుకోవాలని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అవగాహన కల్పించాలని అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ, ఎఇ, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు జడ్పీటీసీ ఎర్ర రణీల యాదగిరి, స్థానిక సర్పంచ్ బట్ట హరిత, ఎంపీటీసీలు జోగు సైదమ్మ, నక్క శంకరమ్మ,నోముల జనార్దన్, సర్పంచ్ లు ఇంతియాజ్, అల్లి సైదులు, బండారు మల్లయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డీసీసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమరం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమురయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు నరేష్, కాంగ్రెస్ నాయకులు గోదల నరేందర్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి, మారం వేణుగోపాల్ రెడ్డి, వేముల గోపినాథ్, మంగదుడ్ల శ్రీనివాస్, వడ్లకొండ పరమేష్, జహంగీర్, బొడ్డు నగేష్, దేవరకొండ జయరాజు, మాచర్ల శ్రీనివాస్, లోడంగి మహేష్, కట్లకుంట్ల రమేష్, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.



అంగన్వాడీలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ,అంగన్వాడీలకు ఎప్పుడు అండగా ఉంటానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. గత సమ్మె కాలంలో ప్రత్యక్షంగా అంగన్వాడీల బాధలు చూసానని కాంగ్రెస్ పాలనలో అంగన్వాడీల బాధలన్నీ తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ దేవరకొండ ప్రాజెక్ట్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా గెలిచిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను సన్మానించారు. అనంతరం సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అంగన్వాడిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 18 వేతనం వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి , అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వనం రాధిక, జిల్లా నాయకులు ఈ .అరుణ, శాంత బాయి, స్వప్న, నాగమణి, సుజాత, గోవిందమ్మ రెడ్డిబాయి, ఫాతిమా, గోపిక, మంగ, యాదమ్మ, శ్రీదేవి, చెంద్రకల, జయలక్ష్మి రమావెంకట్, పద్మ,భాగ్య, మనెమ్మా ,విజయ, వినోద, కవిత, సుజాత, వి. ఆంజనేయులు, జే వెంకట్ రాములు,తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ నూతన ఎస్పీగా చందన దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ ఎస్పీగా చందన దీప్తిని నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మెదక్ జిల్లా ఎస్పీగా పనిచేసిన ఈమెను ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్పీ అపూర్వరావును సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ధర్మారెడ్డి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నల్గొండటౌన్



సీనియర్ నాయకులు నల్లగొండ మండలం అన్నారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోధనపు ధర్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించి తీవ్ర సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ధర్మారెడ్డి పార్టీలో సభ్యులుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని గ్రామంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీకోసం పనిచేశారని కొనిఆడారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. జోహార్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, కొత్త అంజయ్య, గ్రామ కార్యదర్శి భక్తుల వెంకులు పాల్గొన్నారు.

వేడుకలకు ఎలాంటి అనుమతులు లేవు: ఎస్సై

నవతెలంగాణ-పెద్దవూర



నూతన సంవత్సర వేడుకలకు సంబందించి ఎవరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, నిబంధనలు ఉపక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దవూర ఎస్ఐ అజ్మీర రమేష్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంల అదనపు సిబ్బందితో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశామని అన్నారు. డీజేలకు అనుమతి లేదని తెలిపారు. నూతన సంవత్సరం మొదటరోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైక్, కార్లను ఇవ్వకుండా ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తిచేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లోలి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనసంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

2024-25 విద్యా సంవత్సరానికి గానూ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చిన్నా నారాయణపురం (కట్టంగూరు) ప్రిన్సిపాల్ టీ రమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదివి ఉండాలని విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తారని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ప్రవేశపరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారని, జనవరి 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహిస్తారని తెలియజేశారు.

నిధులు కేటాయించాలంటూ ఎమ్మెల్యేకు విన్నపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండల పరిధిలోని బొంగోని చెరువు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆ గ్రామ సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, రామాలయ చైర్మన్ సాయి కృష్ణా రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. వారు ఆదివారం నకిరేకల్‌లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పంచాయతీ బిల్డింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్ల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మహేందర్, మాధవరెడ్డి, కిరణ్ శ్రీకాంత్ ఉన్నారు.

న్యూడెమోక్రసీ పార్టీకి రాజీనామా

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

తన కుటుంబ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు సహకరించనందు వలన ప్రజాసంఘం బాధ్యతలకు రాజీనామా చేస్తున్నానని సీపీఐ(యంఎల్) న్యూడెమోక్రసి పార్టీ జిల్లా నాయకులు బొంగరాల నర్సింహ్మా తెలిపారు. ఇక ముందు పార్టీ కార్యక్రమాలకు రానని, సొంత పనులు చేసుకుంటానని తెలిపారు.



సాగర్లో పర్యాటకుల సందడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రపంచ పర్యాటక కేంద్రం అయిన నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాలనుంచి సాగర్ అందాలను తిలకించేందుకు పర్యాటకులు సాగర్‌కు తరలివచ్చారు. శని, ఆదివారాలు సెలవు దినం కావడంతో పర్యాటకులు తరలివచ్చారు.దీంతో సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల తదితర ప్రాంతాలల్లో పర్యాటకులు సందడిచేశారు. హిల్ కాలనీలోని లాంచీలో విహరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



కొనసాగుతున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ సెయింట్‌జోసెఫ్ స్కూల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు రెండవ రోజుకు చేరుకున్నాయి.బాలుర విభాగంలో నారాయణపేట వర్సెస్ నల్గొండ జట్లు ఫైనల్ లో తలపడగా నల్గొండ జిల్లా విజేతగా నిలిచింది. బాలికల విభాగంలో మేడ్చల్ వర్సెస్ నల్గొండ జిల్లా జట్లు ఫైనల్‌లో తలపడగా మేడ్చల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని నెట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్ తెలిపారు. నేడు ఫాస్ట్ 5 నెట్ బాల్ క్రీడలు జరగనున్నట్లు తెలిపారు.

అడ్వకేట్‌గా అర్హత సాధించడం హర్షనీయం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెంకు చెందిన గాదె గీత అడ్వకేట్‌గా అర్హత పొందటం పట్ల బిజెపి జిల్లా నాయకులు ఆదర్శ రైతు కన్నెబోయిన మహాలింగం యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీత పట్టుదలతో చదివి వివిధ డిగ్రీలతో పాటు ఎల్ఎల్బీ పట్టాను సాధించిందని, ఆమె సేవలు పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని అన్నారు. గీత భర్త గాదె లింగస్వామి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు.

అబ్రహం మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన వలి దాసు అబ్రహం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యం.డి రియాజ్ ఖాన్, యం. యూసుఫ్, చనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, పశుపతి, రఘుపతి, లింగం, మహేష్, సతీష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-దేవరకొండ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దేవరకొండ సాక్షి రిపోర్టర్ కర్నాటి సైదులుకు ఆదివారం ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన నివాసంలో పరామర్శించి తమ వంతు సహకారాన్ని అందిచి తొందరగా కోలుకోవాలని సొసైటీ అధ్యక్షురాలు పందిరి జ్యోతి వెంకన్న ఆకాంక్షించారు. ఆపదలో అవసరం ఉన్న వారికి మా సొసైటీ సభ్యుల సహకారంతో ఆర్థిక సహకారం అందించడానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కొమ్మినేని ఆంజనేయులుయాదవ్, నీలా సంజీవ్ కుమార్, లకుమారపు మల్లయ్య, సముద్రాల ఆనంద్, అలంపల్లి పద్మ, గుండాల నీలిమ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సమన్వయంతో పనిచేయాలి

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సమస్యలు ఎదుర్కోకుండా సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించినటువంటి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి పేదవాడికి అందేవిధంగా కృషిచేయాలని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చూడాలని. ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు గ్రామాలలో నెలకొన్నటువంటి మంచినీటి, విద్యుత్ పెండింగ్ బిల్లుల వంటి పలుసమస్యల పైన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సర్పంచులను ఎమ్మెల్యే బాలు నాయక్, ఎంపీపీ రేఖ శ్రీధర్‌రెడ్డిలు ఘనంగాశాలువాతో సన్మానించారు. అనంతరం అధికారులు ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సిరాజ్‌ఖాన్ ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తహసీల్దార్ జి దివ్యరెడ్డి, సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్సై వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు మృతి తీరని లోటు

- ఎమ్మెల్యే వేముల వీరేశం, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



నవతెలంగాణ-నకిరేకల్

శ్రీనివాస రావు మృతి తీరని లోటని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం టిఎస్ యూటీఎఫ్ కార్యకర్తల ముఖ్య బాధ్యతని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విచినేపల్లి శ్రీనివాసరావు సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుటుంబ సంక్షేమ నిధి చైర్మన్ చావ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూనే, యూటీఎఫ్ కార్యకర్తలు అనుకోని పరిస్థితుల్లో అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలు వీధిన పడకుండా రూ. 6 లక్షలు సంఘం తరపున అందిస్తున్నామన్నారు.ఈ మేరకు శ్రీనివాస రావు భార్యకు ఆర్థిక సాయం చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు,పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు బి.అరుణ, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ గేర నర్సింహ, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, రమాదేవి, యం.మురళయ్య, జె.యాకయ్య, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, పెన్షనర్స్ సంఘం జిల్లా బాధ్యులు వై.కృష్ణారెడ్డి, పి.తిరుమలయ్య, రాకేష్, రఫీ, మధు, రఘు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

- ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం
- మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ డబ్బికార్ మల్లేశ్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ప్రఖ్యాతికావించిందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల, బాలుర సంక్షేమ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా క్విజ్‌పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు కలిగిన పతాకాన్ని డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ ఎగరవేశారు. మహా యోధులు భగత్ సింగ్, అంబేద్కర్, చేగువేరా, జ్యోతిరావు, సావిత్రి భాయ్ పూలేల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఆయనతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడారు. 54 వసంతాల ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం, చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదాలతో శాస్త్రీయ విద్య, అందరికీ ఉపాధి అవకాశాల కోసం విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మెస్ కాస్మోటిక్ చార్జీలు 7,200 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు ఉద్యమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కూడగట్టి పోరాటాలు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర సైదా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న,ప్రసన్న, రవి, మణి,కల్పన రాధిక అంజలి స్వాతి కావ్య మాధవి దేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుత్తా అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ తనయుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం చిట్యాల పట్టణంలోని కనకదుర్గ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కనకదుర్గాదేవి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కొలను వెంకటేష్, పాటి మాధవరెడ్డి, శీలా సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు రూపాని యాదయ్య, రూపాని బిక్షమయ్య, జన్నపాల శ్రీను, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ వార్డు సభ్యులు జన్నపాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాజట్ల ఎంపికలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ బాలుర పాఠశాల మైదానంలో జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే 47వ తెలంగాణ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలలో భాగంగా అండర్ 19 జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలను నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అతన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు భూలోకరావు, కార్యదర్శి జీ. కర్తయ్య, ప్రధాన కార్యదర్శి డొమినిక్, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు వెంకటరత్నం, నెమలి కృష్ణారెడ్డి, చంద్రయ్య, గార్లపాటి శేఖర్, ఏడుకొండలు, నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు రమేష్ జీ, మోహన్ నాయక్, మంగ్తా నాయక్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన యలమ కంటి జానయ్య, మాచర్ల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం సోమయ్య, యాస కరుణాకర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, కామిలే శ్రీధర్ తదితరులున్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుతుందని, ఉపాధ్యాయుల సమస్యలు తీర్చుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, పి.తిరుమలయ్య వరలక్ష్మి, ఎల్.నగేష్, సత్యనారాయణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సంద శ్రీదేవికి డాక్టరేట్



నవతెలంగాణ-నకిరేకల్

సంకల్పం ఉండాలే కానీ అనుకున్న గమ్యాన్ని చేరుకోవచ్చు అని చాటిచెప్పింది డాక్టర్ శ్రీదేవి. నకిరేకల్ నియోజకవర్గంలోని కేతపల్లి మండలం యానిఫాముల గ్రామంలో జన్మించిన శ్రీదేవి ప్రాథమిక విద్యాభ్యాసం నకిరేకల్ ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసింది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ పూర్తిచేసే సమయంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు డాక్టర్ జహీరా బేగం ప్రోత్సాహంతో ఎంబీఏ పూర్తి చేసి ఉపాధ్యాయ రంగంలో తాత్కాలిక ఉద్యోగంలో ప్రవేశించింది. వృత్తిపర సమస్యలు రావడం, అదే సమయంలో తన తండ్రి, సోదరుని మరణం తనను బాగా కుంగతీసాయి. ఈ సమయంలో అధ్యాపకురాలు డాక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో పిహెచ్ డి పరీక్ష రాసి ప్రొఫెసర్ సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో బ్యారిస్టు కెరీర్ అడ్వాన్స్ మెంట్ ఉమెన్ ఫర్ ఇన్ ఐటీ ఇండస్ట్రీస్ అను అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ పొందిన శ్రీదేవిని పలువురు అభినందించారు.

రాజగోపాల్‌రెడ్డి ప్రయత్నం ఫలించేనా?

- మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నం
- అయితే మంత్రి పదవి ..లేకుంటే భార్యకు ఎంపీ టికెట్
- తేల్చుకునేందుకు ఢిల్లీకి పయనం



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి కోసం చేస్తున్న ప్రయత్నం ఫలించేనా? అని పలువురు ప్రశ్నించుకుంటున్నారు.తన ముఖ్య అనుచరులు మాత్రం నూటికి 99శాతం మంత్రి పదవి వస్తుందనే ఆశ భావవ్యక్తం చేస్తున్నారు.ఎన్నికలకు ముందు బిజెపిని వీడి కాంగ్రెస్ లో చేరేందుకు కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు,ఏఐసీసీ నాయకులతో జరిపిన చర్చల్లో రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చేందుకు హామీ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు కోమటిరెడ్డి బ్రదర్స్‌గా తీవ్ర ప్రయత్నం చేస్తామని, అందుకు తమతో పాటు మరికొంతమంది అభ్యర్థులను గెలిపిస్తామని రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి హామీ ఇచ్చినట్లు తెలిసింది.తీరా అధికారంలోకి వచ్చాక మాత్రం ఒకే కుటుంబంలో ఇద్దరికీ మంత్రి పదవులు ఇవ్వమనే తిరఖాస్తు పెట్టొద్దని ఏఐసీసీ పెద్దలతో రాజగోపాల్‌రెడ్డి మొదట్లోనే హామీ తీసుకున్నట్లు తెలిసింది. ఏఐసీసీ పెద్దల హామీపై పూర్తి విశ్వాసం ఉన్న ఆయన ఇటీవల మునుగోడు మండలకేంద్రంలో నిర్వహించిన ఎన్నికల రివ్యూ సమావేశంలో తనకు మంత్రి పదవి తప్పకుండా వస్తుందని, మునుగోడును అభివృద్ధి చేసేందుకు అవకాశం రాబోతుందని కార్యకర్తలను సైతం ఉత్తేజపరిచారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ జరగనుండడంతో తనకిచ్చిన హామీలో భాగంగానే మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీతో సంప్రదించేందుకు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లినట్టు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాజగోపాల్‌రెడ్డికి మొదటి నుంచి సఖ్యత లేని కారణంగానే ఆయన రాష్ట్ర నాయకత్వాన్ని ఆశ్రయించకుండా ఢిల్లీ పెద్దలను ఆశ్రయించినట్టు తెలుస్తుంది.బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరే సందర్భంలో సైతం ఢిల్లీ పెద్దలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది.ఆ సంప్రదింపుల్లో భాగంగానే మునుగోడు టికెట్‌తో పాటు మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ నాయకులతో రాజగోపాల్‌రెడ్డి పక్కగా హామీ తీసుకున్నట్టు ప్రచారం జరుగుతుంది.హామీలో భాగంగానే తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన 99 శాతం ధీమాగా ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో పాటు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థిగా తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని మరో ప్రయత్నం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది.2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,2019 పార్లమెంట్ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా విజయం సాధించిన చరిత్ర బ్రదర్స్‌కు ఉంది.గత రెండు పర్యాయాలు ఎంపీగా విజయం సాధించిన కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాము నిలబెట్టుకున్న అభ్యర్థికి బీఫామ్ ఇస్తే గెలిపించుకుంటామని అందుకు రాజగోపాల్‌రెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని కోరుతున్నట్టు తెలుస్తుంది.లక్ష్మికి సైతం గతంలో ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు పోటీ చేసిన అనుభవం ఉందంటున్నారు.

పార్టీలకతీతంగా కలిసి పనిచేద్దాం

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి

నవతెలంగాణ-మోతె



పార్టీలకతీతంగా మనమంతా కలిసి మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ పద్మావతి అన్నారు.ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు నీతి నిజాయితీగా పనిచేసి అభివృద్ధికి తమకు సహకరించాలని చెప్పారు.ఉత్తంకుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారని, పాలేరు జలాలతో ప్రజల సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖపై సమీక్ష జరుగుతున్నప్పుడు గ్రామాల్లో విద్యుత్ సమస్య లు మెండుగా ఉన్న అధికారి పట్టించుకోవటం లేదని పలువురు సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు.రాఘవపురం ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడీ భవనాల కొరతతో సరుకులు ఎక్కడ దాచాలో అర్థం కాక సిబ్బంది సతమతం అవుతున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో ఒక శిథిలావస్థ కొనసాగిస్తున్నారన్నారు.గతంలో ఒక అధికారి ఈ భవనంలో నడపవద్దని చెప్పిన అదే భవనంలో నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో అంగన్వాడీల భవనాల కొరత తీర్చాలని సర్పంచులు పేర్కొన్నారు.కొత్తగా ఏర్పడిన గ్రామాల్లో డీలర్లు లేక ప్రజలు రెండు మూడు కిలోమీటర్లు నడవలేక సతమతం అవుతున్నారని తెలిపారు.వెంటనే డీలర్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ కరోనా కేసులు రాష్ట్రంలో వ్యాప్తి చెందుతున్నప్పటికీ జిల్లాకు రాలేదని ప్రజల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు .గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా,బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్,తహసీల్దార్ ఎన్‌టి.ప్రకాష్‌రావు,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.



పెచ్చులూడిన పటేల్‌గూడెం రోడ్డు

- తమకు పక్కా రోడ్డు వేయాలంటున్న గ్రామ ప్రజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఒకప్పుడు హైదరాబాద్ వరంగల్ రోడ్డు 30 ఏండ్ల కింద ఈ రోడ్డు గుండానే నిత్యం వేలాది వాహనాలు నడుస్తుండేవి. వాహనదారులు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తూ ఉండేవారు. అప్పుడెప్పుడో వేసిన ఈ రోడ్డును నేడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. హైదరాబాద్-వరంగల్ బైపాస్ రోడ్డు నిర్మాణం కావడంతో, వరంగల్ హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి వాహనాలు దారి గుండా పూర్తిగా బంద్ అయ్యాయి. గుండ్లగూడెం,పెంబర్తి రైల్వే గేట్లు తప్పిస్తూ జాతీయ రహదారి నిర్మాణం జరిగింది. ఆనాటి నుండి ఈ దారి గుండాకేవలం గుండ్లగూడెం, పటేల్ గూడెం, శివలాల్ తండా, శ్రీనివాసపురంకు చెందిన గ్రామాల ప్రజలు మాత్రమే ప్రయాణిస్తున్నారు. దీంతో గడిచిన 20 ఏండ్ల కాలంలో మరమ్మతుపనులు జరగకపోవడంతో నుండి శ్రీనివాసపురం రోడ్డు వరకు మొత్తం రోడ్డు కంకరతేలి గుంతలమయంగా మారింది. ఇటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు, ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ రోడ్డు గుండానే శ్రీనివాస్‌పురం గ్రామం మీదుగా కంకరలారీలు,మట్టి కొట్టే లారీలు 24 గంటల తిరుగుతూ ఉండడంతో రోడ్డు మరింత అధ్వానంగా మారిందని ప్రజలు చెబుతున్నారు.శ్రీనివాస్‌పురం గ్రామం నుండి పటేల్‌గూడెం మెయిన్‌రోడ్డు వరకు ఇటీవల నూతన రోడ్డు నిర్మించారు. శ్రీనివాసపురం గ్రామ ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణంతో ఉపశమనంగా మారింది.పటేల్‌గూడెం నుండి శివాలాల్‌తండా, గుండ్ల గూడెం వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఆయా గ్రామాల ప్రజలు,వాహన దారుల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వ అధికారులను , స్థానిక ప్రజా ప్రతినిధులను, ఎమ్మెల్యేను ప్రజలు కోరుతున్నారు.

ప్రజాపాలనను విజయవంతం చేయండి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు
- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజలు,అభిమానులు, కార్యకర్తలు శుభాకాంక్షలు చెప్పేందుకు ఎవరు హైదరాబాద్ కు రావొద్దని రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త, గ్రామాల్లో, వార్డుల్లో ఉండి వృద్ధులు, నిరక్షరాస్యులకు, అచేతనులకు అండగా ఉంటూ వారికి తోడ్పాటు అందించి అభయహస్తాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వచ్చే వారంలో నల్గొండ జిల్లా పర్యటనకు వచ్చి ప్రతీ ఒక్కరిని కలుస్తానని తెలిపారు. తన కోసం బొకేలు, శాలువాలు కొనవద్దని.. అదే డబ్బును సీఎం రిలీఫ్ ఫండ్‌కు జమచేయాలని ప్రజలు, అభిమానులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఐదేళ్లలో ప్రజాపాలన ద్వారా ప్రజలందరి సమస్యల్ని పరిష్కరించుకుందామని, పదేళ్లుగా ధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మాణం చేసుకునేందుకు కలిసికట్టుగా కృషిచేద్దామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

జిల్లా ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలిపారు. ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎంచుకున్న రంగాల్లో అద్భుతమైన విజయాల్ని అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం మీ కష్టసుఖాల్లో తోడుంటుంది. మీ అందరికి అండగా ఉంటుందని పేర్కొన్నారు.

'కార్యకర్తలకు అండగా ఉంటా'



నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన చిట్టిపాక వీరస్వామి కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాయం సోమిరెడ్డి అతని ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించడంతోపాటు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని తెలిపారు.ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, ఉపాధ్యక్షులు మూరగుండ్ల వీరయ్య, వార్డుసభ్యులు చిటిపాకశ్రీనివాస్,నాయకులు కొండవెంకన్న, రవి, పులుగుజ్జ నరసయ్య, ఎల్లయ్య,పుల్లూరు రమేశ్, జాజుగల్ల రాజు, ముత్తయ్య, దినేష్, జగదీష్ పాల్గొన్నారు.

సమాజ సేవే దేశసేవ

- జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజంలోని అభాగ్యులకు అనాథలకు నిరాశ్రయులకు సేవ చేస్తే అది దేశానికి సేవ చేసినట్లు అవుతుందని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునిర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని కైరలీ పాఠశాలలో నల్లగొండ జిల్లా జనయేత్రి అధ్యక్షులు గాదె నర్సింహా అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యా వైద్యం నిరుపేదలకు అందాలన్నా లక్ష్యంతో గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కులాలకతీతంగా అట్టడుగు పేదవారిని ఆదుకునే లక్ష్యంతో ఏర్పాటుచేసిన జనయేత్రీ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అనంతరం నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జనయేత్రి ఫౌండేషన్ జిల్లా నూతన అధ్యక్షులుగా కనగల్ కు చెందిన గ్రామీణ వైద్యురాలు కంబాల శివ లీల, ప్రధాన కార్యదర్శి గా మిర్యాలగూడ కు చెందిన తాజ్ బాబాను ఎన్నుకున్నారు. అనంతరం ఫౌండేషన్ తరఫున విశిష్ట సేవలు చేయడంతోపాటు అనేక మందిని సేవ మార్గంలో భాగస్వాములు చేస్తూ అనేకమైన ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య వృత్తిని కొనసాగిస్తున్న మునీర్ వైద్య రత్న అవార్డును స్వీకరించిన సందర్భంగా ఆయనను పలువురు శాలువాలు గజమాల మెమొంటలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాయకులు అజ్మాత్ ఖాన్, ఏయస్ఐ కిషోర్, ఫ్లోరైడ్ రయిత జలాల సాధన సమితి నాయకులు అంజయ్య, గౌరవ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, కరెలి స్కూల్ కరస్పండెంట్ అహ్మద్, దయాకర్ రెడ్డి, జాజాల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ పోగుల సందీప్, శివలీల, తాజ్ బాభ,యాదగిరి అమీర్ అలీ, కళ్యాణి, అవిరెండ్ల సందీప్, షిరోజ్ బాబా, రషీద్, శాహీర్, చరణ్, జరీనా, పండు, నిహాల్, వరలక్ష్మి, సరస్వతి, శాంతా బాయి, ఫరోజా, శ్వేత, నోషీన్, నౌజియ, సాయి, యాదగిరి ద్రోణ చారి, హుస్సేన్, మస్తాన్, అలేముద్దిన్, నరేష్, చారి, వేణు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరుగుతున్న 8 వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2023 లో ఈనెల 30, 31వ తేదీలలో జరుగుతున్న పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొని వివిధ ఈవెంట్లలో పతకాలు సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని జిల్లా యువజన, క్రీడల అధికారి కే ధనంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 40 సంవత్సరాల వయస్సు కేటగిరిలో అథ్లెటిక్ అంబోజు అనిల్‌కుమార్ రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించగా, దొడ్ల విజయ వెండి పతకం,50 ఏండ్ల విభాగంలో భువనగిరి పట్టణానికి చెందిన గోనూరు శ్రీనివాస్ బంగారు పతకం, వెండి పతకం సాధించడం జరిగినదని తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులకు జిల్లా యువజన క్రీడల అధికారి అభినందనలు తెలియజేశారు. వీరు జాతీయ క్రీడలలో పాల్గొని బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.





క్రీడలతో మానసిక వికాసం

- 49వ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ బాల, బాలికల ఎంపిక
- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌను

క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఆధ్వర్యంలో 49వ జూనియర్ యాదాద్రి భువనగిరి జిల్లాస్థాయి కబడ్డీ బాల, బాలికల సెలక్షన్, ఆలేరు పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఫ్రెండ్స్ క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి చింతకింది కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొని ఆలేరుకు మంచి పేరు మరియు మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. క్రీడల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని చెప్పారు. ఆలేరును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యేగా,ప్రభుత్వవిప్‌గా కృషి చేస్తానన్నారు. పూల నాగయ్య క్రీడలకు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులకు దుస్తులు, రవాణా ఖర్చులు ఎమ్మెల్యే ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పట్టణఅధ్యక్షులు ఎంఎఏజాజ్, కేసరి యూత్ అధ్యక్షులు రేగు బాలనర్సయ్య, ఎమ్మెస్ విజయ్‌కుమార్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు, గోలనకొండ ఉపసర్పంచ్ మైసయ్య, రిటైర్డ్ టీచర్ పరిగెల రాములు, నీలం పద్మ, ఆరే ప్రశాంత్, గుత్తా శమంత రెడ్డి, మల్లేశం, ఎండి జైనద్దీన్, చింతకింది రామానుజం, నీలం వెంకటస్వామి, శికిలం శ్రీనివాస్, ఎండి బాబా, తుంగ కుమార్, పిక్క శ్రీనివాస్, ముదిగొండ శ్రీకాంత్, ఎగ్గిడి యాదగిరి, ఉప్పలయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కబడ్డీ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రెటరీ ఆలేటి రామ్ కొండల్, గడసంతల మధుసూదన్, బొమ్మెల మల్లేశం, పూల చందర్‌కుమార్, సింగం విజయ్‌కుమార్, అచ్చన సురేందర్, నవీన్, రాము, సందీప్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువత చిత్తు

- మద్యపానం యొక్క సంకేతాలను తెలుసుకోండి

నవతెలంగాణ-తుంగతుర్తి

మద్యపానాన్ని ఆపలేరు. అది తమకు లేదా ఇతరులకు సమస్యలు, మానసిక క్షోభ లేదా శారీరక హాని కలిగించినప్పటికి మద్యం తాగకుండా ఉండలేరు.

ఆల్కహాల్ వాడకం రుగ్మత ఒక వ్యాధినా?

ఆల్కహాల్ వినియోగ రుగ్మత తేలికపాటి,మితమైన లేదా తీవ్రంగా ఉండవచ్చు.ఇది త్వరగా లేదా చాలాకాలం పాటు అభివృద్ధి చెందుతుంది.దీనిని ఆల్కహాల్ డిపెండెన్స్, ఆల్కహాల్ అడిక్షన్ లేదా ఆల్కహాల్ దుర్వినియోగం అని కూడా అంటారు.

ఆల్కహాల్ వాడకం రుగ్మత సాధారణం?

15 నుండి 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న తెలంగాణ సమాజం ఏదో ఒక రకంగా ఆల్కహాల్ రుచి చూసిన వారు ఉన్నారు.

అతిగా తాగడం నిన్ను ఎలా ప్రభావితం చేస్తుంది?

అతిగా మద్యం సేవించడం వల్ల మీ ఆరోగ్యం దెబ్బతింటుంది.చిత్తవైకల్యంతో సహా మెదడు దెబ్బతింటుంది. నిరాశ, నిరాశ, ఆత్మహత్య,రొమ్ము, కాలేయం, పెద్దప్రేగు, నోటి క్యాన్సర్లు. పిండం ఆల్కహాల్ సిండ్రోమ్ (పుట్టుక ముందు ఆల్కహాల్‌కు గురైనట్లయితే).ప్రమాదాలకు దారి,సిర్రోసిస్, హెపటైటిస్ మరియు ఫ్యాటీ లివర్ వంటి కాలేయ సమస్యలు. బ్లాక్‌అవుట్‌లు, దాడులు, మరియు నరహత్యలు కూడా,తరచుగా లేదా అధికంగా మద్యపానం చేయడం వల్ల వ్యక్తిగత సమస్యలకు దారితీయవచ్చు, డబ్బువృధా, వ్యక్తిగత సంబంధాలు తగ్గిపోవచ్చు.

లక్షణాలు, కారణాలేంటి?

ఆల్కహాల్ వాడకం రుగ్మతకు కారణమేమిటో అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు ఇప్పటికీ ప్రయత్నిస్తున్నారు. ఇది కింది వాటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కలయికగా కనిపిస్తుంది.జన్యుశాస్త్రం, చిన్ననాటి సంఘటనలు,భావోద్వేగ నొప్పి నుండి ఉపశమనం పొందే ప్రయత్నాలు అనగా బర్త్ డే, మన తెలంగాణ యందు సుఖం వచ్చినా దుఃఖం వచ్చినా ఏది వచ్చిన పార్టీనే దానిలో ముఖ్యంగా మద్యం లేకుండా ఉండదు,ఉన్నాక ఫుల్‌గా లగించే వేయాలి అందులో స్పెషల్ డే 31 డిసెంబర్ పార్టీలు.

ఈ పార్టీలతో వ్యక్తులు ఆల్కహాల్ వినియోగ రుగ్మతను అభివృద్ధి చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.తరచుగా మద్యం సేవించడం, పెద్ద మొత్తంలో లేదా జీవితంలో ప్రారంభంలో మొదలు పెట్టి అలానే కంటిన్యూ చేస్తున్నారు.

శారీరక లేదా లైంగిక వేధింపుల వంటి అనుబావపూర్వక గాయం. మద్యపాన రుగ్మత యొక్క కుటుంబ చరిత్రను కలిగి ఉండండి. దుఃఖం, ఆందోళన, డిప్రెషన్, రుగ్మతలు మరియు పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ వంటి మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి.

ఆల్కహాల్ వినియోగ రుగ్మత యొక్క సంకేతాలు

జరిగిన విషయాలు గుర్తుకు రావడం లేదా మరచి పోవడం కోసం. మీకు లేదా ఇతరులకు బాధ లేదా హాని కలిగించినా కూడా తాగడం కొనసాగించడం.మీరు అనుకున్నదానికంటే ఎక్కువ లేదా ఎక్కువసేపు తాగడం.మీరు మద్యపానం చేయనప్పుడు చిరాకుగా లేదా పిచ్చిగా అనిపించడం.తరచుగా హ్యాంగోవర్లుతో వీరు మద్యపానం చేస్తున్నప్పుడు ప్రమాదకర పరిస్థితుల్లోకి రావడం (ఉదాహరణకు, డ్రైవింగ్ చేయడం, అసురక్షిత సెక్స్ లేదా వ డి పో వ డం). మద్యం తాగాలి అనే కోరికలు కలిగి ఉంటారు. మద్యపానం కారణంగా పని, కాలేజి బంధు చేయడం, పని చేయలేక పోవడం. అదే ప్రభావాన్ని (మత్తును) పొందడానికి మరింత ఎక్కువగా త్రాగాలి.వీరు తాగడం ప్రారంభించిన తర్వాత తాగడం ఆపలేరు. చాలా సమయం తాగడం లేదా తాగడం నుండి కోలుకోవడం.తగ్గించుకోవాలనుకున్నా కుదరలేదు. మద్యంపై మక్కువ ఉన్న వ్యక్తి కూడా మద్యపానాన్ని తగ్గించినప్పుడు లేదా మద్యపానాన్ని ఆపినప్పుడు ఉపసంహరణ లక్షణాలను అనుభవించవచ్చు,



అవి:

ఆందోళన,డిప్రెషన్,చిరాకు,వికారం, నోరుఎండిపోవడం. గుండె ఎక్కువగా కొట్టుకోవడం,అశాంతి,వణుకు,చెమటలు పడుతుటాయి,నిద్ర పట్టడంలో ఇబ్బంది,మూర్ఛలు,దయ్యం పట్టి నట్లు లేదా చూచి నట్టు (భ్రాంతులు),కోమా, మరణం.

మద్యపానం యొక్క దశలు ఏమిటి?

ప్రమాదంలో ఉన్న దశ

ఇది మీరు సామాజికంగా తాగడం లేదా ఒత్తిడిని తగ్గించుకోవడానికి లేదా మంచి అనుభూతిని పొందడం కోసం తాగడం. మీరు ఆల్కహాల్ పట్ల సహనం పెంచుకోవడం, ఫ్రెండ్స్ బర్త్ డే పార్టీ, ఇంకో ఏదో ఒక్క పార్టీ నుండి ప్రారంభించవచ్చు.

ప్రారంభ ఆల్కహాల్ వినియోగ రుగ్మత: ఈ దశలో, మీరు ఒంటరిగా లేదా రహస్యంగా తాగడం, మద్యం గురించి ఎక్కువగా ఆలోచిస్తూ తనను తాను మరిచిపోయే స్థాయికి చేరుకు%శీ%టారు

మధ్య-దశ మద్యపానం తాగడం: వీరి ఆల్కహాల్ వినియోగం ఇప్పుడు నియంత్రణలో లేదు మరియు రోజువారీ జీవితంలో (పని, కుటుంబం, ఆర్థిక, శారీరక మరియు మానసిక ఆరోగ్యం) సమస్యలను కలిగిస్తుంది. ల్యాబ్ పరీక్షలు మరియు స్కాన్లలో అవయవాలు దెబ్బతినడం చూడవచ్చు.

మద్యపానం చివరి దశ

వీరు ఆహారం, సాన్నిహిత్యం, కుటుంబం, ఆరోగ్యం, ఆనందాన్ని మినహాయించి ఇప్పుడు వీరి జీవితంలో మద్యపానం ప్రధాన దృష్టి. నిరాశ, అవయవ నష్టం, మరణం కూడా సభవించవచ్చును.

ఆరోగ్యంపై ప్రభావం

కాలేయ వ్యాధి: కాలేయంలో కొవ్వు పెరుగుతుంది దీనిని హెపటిక్ స్టెటోసిస్, కాలేయ వాపు ఆల్కలిక్ హైపటైటిస్ అంటారు.

జీర్ణ వ్యవస్థలో సమస్యలు: తరచుగా గ్యాస్ రావడం, అన్నవాహికలో పూతలు, బి విటమిన్ లోపం,ప్రాంక్యయాసిస్ దెబ్బతినడం, అజీర్తి, ఆకలిగా ఉన్న తినలేకపోవడం జరుగుతుంది.

గుండె సమస్యలు: అధిక రక్తపోటు, క్రమ రహిత హృదయ స్పందన, హార్ట్ స్ట్రోక్ కూడా రావచ్చు.

మధుమేహం: ఆల్కహాల్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కర స్థాయి తగ్గి హైపోగ్లాస్మియా రావచ్చు.

వైవాహిక జీవితంలో సమస్యలు: పురుషులలో అత్యధికంగా అంగస్తంభనలు, సమయానుకూలంగా కాకుండా వీరి ప్రవర్తనలో విపరీత ధోరణి కనిపిస్తుంది. కొన్ని సందర్భాలలో వీరు ఏమి మాట్లాడుతున్నారో వీరికి ఏమీ అర్థం అవ్వవు ఇవి సమస్యలకు దారితీస్తాయి. స్త్రీల యందు మద్యపానం రుతుక్రమానికి అంతరాయం ఏర్పడుతుంది.

కంటి సమస్యలు: అతిగా మద్యపానం సేవించడం వల్ల అసంకల్పితంగా వేగవంతమైన కంటి కదలికలు కనిపిస్తాయి, విటమిన్ బి1 థయామిన్ లోపం ఏర్పడుతుంది.

పుట్టుకతో సమస్యలు

గర్భధారణ సమయంలో మద్యపానం ఎక్కువగా తీసుకోవడం వల్ల గర్భస్రావం, జీవితకాలంలో శారీరక సమస్యలతో బిడ్డ పుట్టడానికి కారణం అవుతాయి.

అంగ వైకల్యం: ఆల్కహాల్‌ను అతిగా తీసుకోవడం వలన ఈ ఆల్కహాల్ ప్రభావం వల్ల ఎముక మజ్జను శిథిలం చేయడం వలన ఎముక గోడలు మందం తగ్గి ఆస్టియోపోరోసిస్ కు గురవుతారు దీని వలన రక్త కణాల ఉత్పత్తిని మరియు ప్లేట్లెట్ ను తగ్గిస్తుంది.

నాడీ సంబంధ సమస్యలు: మద్యపానం ఎక్కువగా తీసుకోవడం వల్ల నిద్రలేమి, క్రమ రహిత ఆలోచనలు, జ్ఞాపకశక్తి ముందగించడం, చేతులు కాళ్ళు నడవడంలో తడబడటం, మన నియంత్రణను కోల్పోవడం వంటివి జరుగుతాయి.

భద్రత మీద ప్రభావం: అతిగా మద్యం సేవించి బండి నడిపినట్లయితే, తను తన నియంత్రణను కోల్పోయి, క్రమ రహిత ఆలోచనల తోటి బండిని రోడ్డు మీద సక్రమంగా నడపకుండా వారి ప్రాణాల మీదికి, అభం శుభం తెలియని ఇతరుల ప్రాణాల మీదికి ప్రమాదాలు తెచ్చిపెట్టి కుటుంబ సభ్యులను ఒంటరి చేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో అంగవైకల్యం, అవయవాలు కోల్పోవడం, హాస్పిటల్ అడ్మిట్ కావడం ఆర్థిక సమస్యలకు కారకులవుతున్నారు. కొందరు అలైంగిక శృంగారం, వేధింపులు, హింసాత్మక నేరాలు గోరాలకు పాల్పడానికి మద్యపానం అనే కారకాన్ని తీసుకుంటున్నారు. కొందరు గ్రూప్ రాజకీయాల్లో గొడవలకు పాల్పడుతున్నారు.గూండాయిజం, రౌడీయిజం ప్రేరేపించబడుతుంది.కొందరు ఆత్మహత్యలు ప్రేరేపించుకోవడానికి, ఆత్మహత్య చేసుకోవడానికి కూడా మద్యపానం ఎక్కువగా తీసుకుంటున్నారు.

నివారణా మార్గాలివే..

మద్యపానం తీసుకోవడం మూలన మనం,మనయొక్క వయస్సు, ఆర్థిక, సామాజిక స్థితిని దృష్టిలో ఉంచుకొని, పైన తెలిపిన దూష్ప్రభావాలు దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి సన్నద్ధం అవ్వాలి. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనాలి. తాగి బండి నడపడం వల్ల భద్రత ప్రమాణాలు కోల్పోయి వారు వారితో పాటు వారి ఫ్యామిలీని అభం శుభం తెలియని వేరొక ఫ్యామిలీ ప్రమాదాల ద్వారా నరకయాతనకు గురి చేస్తున్నారు. వీరికి ఇన్సూరెన్స్ కూడా వర్తించదు. దీనికి తోడు ఇబ్బందులతో సతమతమవుతుంటారు. అనే విషయాన్ని దృష్టి ఎందుకు ఉంచుకొని జరగకుండా చూసుకోవాలి బాధ్యతను గుర్తు ఎరగాలి. తాగి ఆత్మహత్యయత్నం చేస్తున్న వారు జీవితం విలువ తెలుసుకోవడం కోసం మన పెద్దవారిని కానీ సైకలాజికల్ కౌన్సెలర్‌ను కానీ సైకాలజిస్ట్ సంప్రదించవచ్చు.మద్యం మత్తును వదిలించుకోవచ్చు.సంతోషంగా జీవించవచ్చు.

జడల నాగరాజు,సైకలాజికల్ కౌన్సిలర్
ఫోన్ నెం:9292051679,9963251679